
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25, మార్చి 2025 | 16 పేజీలు


## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి

## లంచం కొట్టు
# పోస్టింగ్ పట్టు



2 లో..


### లక్షలు పలుకుతున్న ఖాకీల పోస్టింగ్స్..
### "లక్ష"ణంగా పైరవీలు..

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: సమాజంలో చట్టాన్ని సంరక్షించే ప్రధాన బాధ్యత వారిదే...అందుకే వారికోసం ప్రత్యేక శాఖ..ఫుల్ పవర్...ఇంకేముంది మాకు అడ్డేది మమ్మల్ని ఆపేది ఎవరు అనుకుంటూ ఇష్టరాజ్యాంగ అవినీతికి తెరలేపిన పోలీసు పోస్టింగులు,బదిలీలపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం....

**లంచంతో పోస్టింగ్ హా:**

ప్రజల రక్షణ,న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిదే..కానీ న్యాయం మాట అటుంచి "లా అండ్ ఆర్డర్ పోస్టింగ్" కోసం ఖాకీలే ఏకంగా లంచాలు ఇస్తుండటం విశేషం... మరి డబ్బులు ఇచ్చి పోస్టింగులు,బదిలీలు పొందిన అధికారులు ఎలా న్యాయంగా పనిచేస్తారు ..ఇంతకీ వారు పోస్టింగ్ కి లక్షల్లో లంచాలు ఇచ్చారంటే వారి నెలవారీ అక్రమ సంపాదన ఏ రేంజ్ లో ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు ..

సాధారణంగా ఉన్నతాధికారి బదిలీలు జరిగినప్పుడు కొత్తగా బాధ్యతలు చేపట్టే అధికారులు కిందిస్థాయి అధికారులను బదిలీలు చేయడం రివాజు.కమిషనరేట్ పరిధిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన బాస్ అధికారుల బదిలీలు చేయకున్నా..కిందిస్థాయి అధికారులు బదిలీ నీ సాకుగా చూపుతూ పోస్టింగులు కోసం నేతల దగ్గర పడిగాపులు పడుతున్నారు.అడిగినంత ఇచ్చి కోరుకున్న పోస్టింగ్ దక్కించుకునేందుకు నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.



### అసెంబ్లీలో సింగిల్‌విండోలలో రైతు రుణమాఫీపై
## తూర్పారా పట్టిన కౌశిక్‌రెడ్డి

2 లో..



**కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌కే రుణమాఫీ దిక్కులేదు..**
**ఇదేనా రైతు రుణమాఫీ అంటే.. ?**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పక్కనపెట్టి రాష్ట్ర ప్రజానికాన్ని ప్రతిపక్ష పార్టీలను మసిపూసి మారెడుకాయ చేస్తుందని, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌కే రుణమాఫీ కాలేదని, ఆధారాలతో యుక్తంగా అసెంబ్లీలో హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తూర్పారా పట్టారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జూపాక, వీణవంక సింగిల్‌విండోలలో ఇంత వరకు 45శాతం మాత్రమే రైతుకు రుణమాఫీ జరిగిందని, జూపాక సింగిల్‌విండోలో మాజీ సర్పంచ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షురాలు చిన్నక్క, విజయలత సంబంధించిన లక్ష 59వేల రూపాయల రుణమాఫీ ఇంత వరకు జరగలేదని, అదే సింగిల్‌విండోలో చెల్పూర్, వల్బాపూర్ గ్రామాలలో వందలాది మంది రైతులకు కనీసం 87000 రూపాయలు కూడా రుణమాఫీ జరగలేదని ఆధారాలతో యుక్తంగా అసెంబ్లీలో స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.

## టీబీ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లాలో క్షయ (టీ.బీ.) నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ప్రపంచ టీ.బీ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని..

16లో..

### తపంచాతో తిరుగుతున్న
## ఇరువురు వ్యక్తుల పట్టివేత



పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

విచారణ జరుపుతున్నట్లు వెల్లడించిన పోలీసులు

3 లో..

# లంచం కొట్టు పోస్టింగ్ పట్టు

మొదటి పేజి తరువాయి..

ఇటీవలే జిల్లాలో ఎస్ఐల బదిలీ జరగడంతో ,మరిన్ని జరుగుతాయనే ఉద్దేశ్యంతో ముందస్తుగా కుర్చీల కొట్లాట మొదలుపెట్టినట్లు సమాచారం.ఈ కుర్చీల కొట్లాట ఏ స్థాయికి వెళ్లిందంటే ఒక పోస్టింగ్ కోసం వేలంపాట తరహాలో పోటీపడుతున్నట్లు తెలిసింది.జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న ఓ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పోస్ట్ తో పాటు సర్కిల్ పోస్ట్ కూడా అత్యధిక ధర పలుకుతుంది.గతంలో ఒక అధికారి లక్షలు కుమ్మరించి పోస్టింగ్ వస్తె,అప్పటి సిపి అతనిని రాజకీయ పైరవీలకు అవకాశం లేదని చేర్చుకోలేదు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఆ పోలీస్ స్టేషన్ లో పనిచేసేందుకు మొన్నటికి మొన్న బదిలీపై పక్క జిల్లాకు వెళ్లిన ఒక ఎస్ఐ లక్షల్లో ఆఫర్ చేసి కైవసం చేసుకున్నట్లు చర్చ కొనసాగుతోంది.మరో రెండు, మూడు రోజుల్లో బదిలీలు ఉన్న క్రమంలో పోస్టింగ్ లా కోసం అధికారులు సూట్ కేసులు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**గతం పునరావృతం:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అధికారుల బదిలీలు,రాజకీయ నాయకుల లేఖల మేరకు జరిగేవి.అయితే లేఖల ఖరీదు కూడా పోస్ట్ ను బట్టి ఉండేది.పోస్ట్ దక్కించుకున్న తర్వాత అందినకాడికి దండుకుని మరో చోటికి బదిలీ అయ్యేవారు.గత సిపి అవినీతి అధికారులకు అవకాశం ఇవ్వకపోగా విచారించిన క్రమంలో అధికారుల అవినీతి పెద్దఎత్తున బట్టబయలైంది.చాలా మంది అధికారులను కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ లో పనిచేసేందుకు పనికిరారని సరెండర్ విషయం విధితమే...

**ప్రజలకు న్యాయం జరిగేనా..**

రక్షణ,న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కే బాధితులకు లంచం ఇవ్వకుండా న్యాయం జరుగుతుందా లేదా అనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది..ఎందుకంటే లక్షల్లో లంచం ఇచ్చి పోస్టింగులు తెచ్చుకున్న అధికారులు ఏ మేరకు బాధితులకు న్యాయం చేస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి..ప్రస్తుతం కమిషనరేట్ లో పరిస్థితులు మారుతున్నాయి..మళ్ళీ లంచాలు,సూట్ కేసుల సంస్కృతికి తెరలేపడం చర్చ నియాయాంశమైంది...కొత్త సిపి రాజకీయ పైరవీలతో వచ్చే అధికారులకు ప్రాధాన్యత ఇచ్చి పోస్టింగులు,బదిలీలు చేస్తారా లేక వారి నిజాయితే కొలమానంగా పోస్టింగులు, బదిలీలు ఉంటాయా అనే విషయం తెలియాలంటే వేచి చూడాల్సిందే..

# అసెంబ్లీలో సింగిల్‌విండోలలో రైతు రుణమాఫీపై తూర్పారా పట్టిన కౌశిక్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి..

వీణవంక సింగిల్‌విండోలో 1070మంది రైతులు ఉండగా, 495మందికి జరిగిందని, అంటే 45శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని, కానీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని, దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల మేరకు 2లక్షల రూపాయల మేర తక్షణంగా రుణమాఫీ జరగాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. రైతు భరోసా కింద ఇప్పటికి కూడా రైతు ఖాతాలో పడలేదని అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు. హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అప్పటి ప్రభుత్వం స్పోర్ట్స్ గ్రౌండ్ కోసం 10కోట్ల రూపాయలు కేటాయించిందని, ఇప్పటికి 20శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా నిధులు విడుదల చేసి, స్పోర్ట్స్ గ్రౌండ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుని, క్రీడాకారులకు అందించాలని కౌశిక్‌రెడ్డి స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.

కమలాపూర్ బస్టాండ్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం తక్షణమే కోటి రూపాయల నిధులు విడుదల చేయాలని, ఖాజీపేట-బలార్షా సెక్షన్ల మధ్య ఉన్న ఉప్పల్ ఆర్‌వోబి బ్రిడ్జి నిర్మాణంలో నిధులు లేక పనులు నత్తనడకన నడుస్తున్నాయని, కరీంనగర్ బిజెపి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నిర్లక్ష్యం మూలంగానే ఉప్పల్ ఆర్‌వోబి ఇంత వరకు పూర్తి కాలేదని, దీనిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఇలా ఉండగా, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు మహిళలు అండర్ -19 క్రికెట్‌కు ఎంపికయ్యారని, అందులో త్రిషకి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల నజారానా అందజేసిందని, తన తోటి క్రీడాకారిణి క్రీతికి కేవలం 10లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చి, ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎలాంటి వివక్ష లేకుండా క్రీతికి కూడా కోటి రూపాయలు కేటాయించాలని, ఒక మాజీ క్రికెటర్‌గా ఐపిఎల్ ఆడిన వ్యక్తిగా, శాసనసభ్యునిగా సభ దృష్టికి తీసుకువస్తున్నానని, క్రీడాకారుల పట్ల వివక్ష చూపెట్టరాదని అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు, రెండు లక్షల పై చిలుకు బకాయిలు ఉన్న రైతులకు సైతం వారు మిగతా సొమ్ము చెల్లించుకుంటే ప్రభుత్వం వారికి చెల్లిస్తుందని, ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని వ్యవసాయ సహాయ సహకార సంఘాలలో ఒక వెయ్యి రూపాయలు మొదలుకుని, రెండు లక్షల వరకు రైతు రుణాలు బాకీ ఉన్న రైతుల రుణమాఫీని ప్రభుత్వం వ్యవసాయ అధికారుల చేత సునిశితంగా, వివక్షత లేకుండా పరిశీలించి, రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేసారు. దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలోని రుణమాఫీ కానీ రైతాంగం కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తీరు పట్ల గ్రామాగ్రామాన రైతులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# క్షయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు

**ఖమ్మం మార్చి 24, ప్రభాతవార్త**

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అధ్యక్షతన సోమవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి లో జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతిబాయి , జిల్లా పంచాయతి అధికారి ఆశాలత , ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరావు , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ , ఎం సి హెచ్ విభాగం సూపరింటెండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఎల్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామారావు, మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ రావు హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు, రాత్రి పూట చమటలు పట్టడం, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య



కేంద్రం వద్ద ఉచితంగా తెమడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టి.బి నిర్ధారణ అనంతరం ఉచితంగా టి.బి మందులు ఆశ కార్యకర్తల ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.1000 క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుందని వివరించారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటి వరకు 35 గ్రామ పంచాయితీలను క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా డిక్లేర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. టి.బి నిక్షయ మిత్రగా ముగ్గురు టీబీ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్స్ ను వారి పోషణ నిమిత్తం ఒక నెలకు సరిపడ సరుకులను అందించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ క్షయ వ్యాధిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని టి బి వ్యాధి లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. జిల్లా పంచాయతి అధికారి ఆశాలత మాట్లాడుతూ క్షయ వ్యాధిని అరికట్టడంలో వారి డిపార్ట్మెంట్ తరుపున తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రతి నెల టీబీ వ్యాధి పైన సమీక్ష కూడా చేస్తామని తెలి పారు.అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులు టీబీ వ్యాధి గురించి మాట్లాడారు. టీబీ వ్యాధి గురించి జబ్బు బారిన పడ్డాక తీసుకోవాల్సిన జాగ్రతల గురించి మాట్లాడిన కుమారి సంజనా సతుపల్లి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థినికి మొదటి బహుమతిగా 1000 పారితోషికంను జిల్లా క్షయ నివారణ అధికారి అందించారు. కుమారి ఏంజెల్, మమత నర్సింగ్ కాలేజీ ఖమ్మం విద్యార్థినికి రెండవ బహుమతిగా 500 రూపాయలను అందిచారు, వ్యాధి గురించి చక్కని పోస్టర్ తయారు చేసిన మమత మెడికల్ కాలేజీ విద్యార్థిని కుమారి రిద తబస్సుం కి ప్రశంసా పత్రాన్ని అందించారు. టీబీ చాంపియన్ అనగా టిబి వ్యాధి నుండి పూర్తిగా చికిత్స అయిపోయిన వ్యక్తి తనకు టీబీ వచ్చాక ఎలాంటి సమస్యలు వచ్చాయో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారో మందులు వేసుకున్నప్పుడు ఎలా ఉండాలో వివరించారు.ఈ కార్యక్రమంలో మమత కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అభ్యుదయ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సత్తుపల్లి విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి

## హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టియుడబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు




**ఖమ్మం మార్చి24 , ప్రభాతవార్త :**

ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఊరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు.ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మార్చి 24, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని, తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన కే. లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్ లో 4వ తరగతి చదువుతున్నారని, స్కూల్ యాజమాన్యం తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

## గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయం సంస్థ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ఆల్ ఫోర్స్ వార్షికోత్సవ సమ్మోహ నానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.



విద్యార్థులు సమాజంపై అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని అందివచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు. విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని పేద ప్రజల విద్యార్థులకు సైతం తక్కువ ఖర్చుతో కార్పోరేట్ విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థిని ,విద్యార్థులు జోరుగా హుషారుగా నృత్యాలు చేస్తూ ఆట పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలు వురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కందుకూరి ప్రకాష్, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త:



నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు యువకులను మేడిపల్లి పోలీసులు పట్టు కొని సోమవారం అరెస్టు చేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాములు కేసు వివరాలను వెల్లడించారు. మెట్పల్లి పట్టణానికి చెందిన గోల్కొండ హరీష్, బొల్లంపల్లి అభిషేక్ ఒడిషాకు చెందిన దీపక్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి జిల్లాలోని మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల పరిసర ప్రాంతాలకు చెందిన యువతకు అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మేడిపల్లి మండలం ఎస్సారెస్పీ కెనాల్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరి యువకుల కదిలికలను గమనించిన పోలీసులు పట్టుకునే ప్రయత్నం చేయగా తప్పించుకునేందుకు ప్లాన్ వేయగా, వెంబడించిన పోలీసులు కట్లకుంట రోడ్ సమీపంలో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి నుంచి 2.2 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని గంజాయి విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని డీఎస్పీ వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు దీపక్ అలియాస్ సూరజ్ ను త్వరలో పట్టుకుంటామని, ఈ నిందితులను పట్టుకో వడంలో చాకచక్యంగా వ్యవహరించిన మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్, సిబ్బంది చంద్రశేఖర్, మహేశ్వర్, రాజశేఖర్, భగవాన్ కు నగదు బహుమతి అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సేవారత్న అవార్డు అందుకున్న భీష్మచారి కి అభినందనలు

ఓదెల ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాలుగా అవయవ శరీర నేత్రదానాలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజహితం కోరి పాటుపడుతున్న ఓదెల మండల కేంద్ర నివాసి డాక్టర్ మేరుగు భీష్మాచారికి సామాజిక సేవా రంగంలో సేవారత్న అవార్డుప్రధానం చేశారు హైదరాబాద్ కు చెందిన సర్వేజనా సు ఖినోభవంతు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కార్యవర్గం ఇట్టి అవార్డును ఉగాది జాతీయ పురస్కారాలలో భాగంగా 23.3.25 ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య కళానిలయం మెయిన్ హాలులో సాయంత్రం జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య హైకోర్టు రిటైర్డ్ మరియు చైర్ పర్సన్ ( రి)మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ .విశిష్ట అతిథి జి మహేంద్ర కుమార్ రెడ్డి సభాధ్యక్షులు మండడి కృష్ణారెడ్డి దైవజ్ఞ శర్మ చేతులమీదుగా అవార్డు గ్రహీత డాక్టర్ భీష్మ చారి కి సేవ రత్న అవార్డు అందజేసినారు అవార్డు అందుకున్న సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి కి అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తోపాటు ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజలు బైరి వినోద్ భీమనపల్లి పృథ్వీరాజ్,మేర్గు దేవకి గార్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య



సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు , చంద్రమౌళి, ఓదెల టీం సభ్యులు మండల అధ్యక్షులు కొండ్ర వేణు క్యాతం మల్లేశం మెరుగు సారంగం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతం వెంకటేశ్వర్లు అల్లం సతీష్ జి.నవీన్ బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ సోమన్ పల్లి గ్రామంలో గొంటి రాజన్న తల్లి బాపమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ మొగిలి మాజీ ఎంపీటీసీ గంగన్న తదితర నాయకులు ఉన్నారు

# మృతుడి కుటుంబానికి స్నేహితుల అండ

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త



వారంతా హైస్కూల్ విద్యా భ్యాసంలో మిత్రులు. ఇటీవల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వారి ఎస్ఎస్సి బ్యాచ్మెట్ మేర్గు రాజు హఠాన్మరణం చెందగా వారంతా వెళ్లి ఆతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమ మిత్రుడి మృతి కారణంగా పుట్టెడు దుఃఖంలో మునిగి ఉన్న అతని తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. మిత్రులుగా వారికి చేతనైనా సాయం చేసారు. గూడూరులోని అరవింద విద్యాలయంలో 2007-08 ఎస్ఎస్సి బ్యాచ్కు చెందిన రాజు మృతి అతని బ్యాచ్మేట్స్ ను ఆవేదనకు గురిచేసింది. తమ మిత్రుడి కుటుంబానికి ఏదో విధంగా తాము తోడ్పాటునందించాలనే ఆలోచనతో తలాకొంత మొత్తాన్ని షేర్ చేసుకున్నారు. ఈ విధంగా సేకరించిన రూ.62వేలను మిత్రుడి తల్లిదండ్రులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మేర్గు శరత్, సమ్మెట చాణక్య, బుర్రి గణేష్, వాంకుడోతు చప్నా, లావుడ్యా సురేష్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# తపంచాతో తిరుగుతున్న ఇరువురు వ్యక్తుల పట్టివేత

## పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

## విచారణ జరుపుతున్నట్లు వెల్లడించిన పోలీసులు

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో తపంచాతో సంచారిస్తున్న ఇరువురు వ్యక్తులను గ్రామస్తులు సోమవారం పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్కు చెందిన వ్యక్తులుగా అనుమానిస్తున్న వ్యక్తులు ఇరువురు ఇదే మండలం చింతలూర్ గ్రామంలోని కల్లు మండవాలో ఒకరిని తపంచాతో బెదిరించగాబాధితుడి అరుపులతో గ్రామస్తులు పరుగున రాగ గమనించిన సదరు వ్యక్తులు పరారు కాగ వెంబడించారు. రామాజీపేట గ్రామంలోని ఓ ఇంట్లోకి చొరబడి తలదాచుకోగా ఆ వ్యక్తులను గ్రామస్తుల సహకారంతో పట్టుకొని చితకబాదారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద తపంచా లభించింది. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి విచారణ జరుపుతున్నారు.

# గుండెపోటుతో రిటైర్డ్ ఉద్యోగి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన కుసుమ సారంగపాణి (68) అనే రిటైర్డ్ ఉద్యోగి గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు సింగరేణి సంఘంలో నాయకుడిగా, శివరామకృష్ణ భజన మండలిలో గాయకుడిగా, వందలాది పాటలు పాడిన వ్యక్తిగా పేరొందాడు. సారంగపాణి మృతి పట్ల హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వాకర్స్ కార్యవర్గం గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కొలిపాక సారయ్య, మునీరుద్దీన్, రవీందర్ లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సారంగపాణి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకటరాజం, సదానందం, ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్, సుధాకర్, కొన్ని రాజిరెడ్డి, రమేష్, ఇంద్రసేనారెడ్డి, భీమగోని సురేష్, మొగిలి, విద్యానంద్, ఆలేటి రవీందర్, మారేపల్లి శ్రీనివాస్, మహిపాల్, రామగిరి అంకూస్, కొలిపాక శ్రీనివాస్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి గాయాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బొబ్బిలి రాజయ్య వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కేందుకు వెళుతుండగా శ్రీరాంపూర్ పందిళ్ళ ప్రధాన రహ దారిపై సోమవారం వెనుక నుండి వచ్చిన కారు ఢీకొనడంతో రాజయ్య గాయాల పాలయ్యాడు గమనించిన స్థానికులు రాజయ్యను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కరీంనగర్ తరలించారు.

# చిప్పలపల్లి పెద్దమ్మగుడి లో వ్యక్తి ఆత్మహత్య

ముస్తాబాద్ మార్చ్ 24 ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన గాడిచర్ల పరశురాములు తండ్రి చిన్నసాయిలు వయసు 50 సంవత్సరాలు అనునతడు తన భూమి చదును చేసి బోర్లు వేయగా అప్పులు అయ్యాయని. అప్పులు తీర్చుటకు తనకున్న అన్నదమ్ముల పొలంలో భూమిలో నుండి రెండు గుంటలు అమ్మినాడు అట్టి భూమి రిజిస్ట్రేషన్ కోసం తన అన్న లక్ష్మీ సంతకం పెట్టలేదని అప్పుల గురించి మరియు భూమి రిజిస్ట్రేషన్ అయితలేదని బాధతో జీవితంపై విరక్తి చెంది 23 3 2025 రోజున రాత్రి చిప్పలపల్లి పెద్దమ్మగుడి ఆలయ ఆవరణలో గుడి గంటకు ఉరి వేసుకొని మృతి చెందినాడు మృతునికి భార్య పద్మ. ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఇద్దరు కుమారులు కలరు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## యాదవుల రాజకీయ చైతన్యమే లక్ష్యం

కోరుట్ల రూరల్, ప్రభాత వార్త

యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకువరావడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.కోరుట్ల మండలం నాగుల పేట గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు నిర్వహించి జిల్లా యాదవ సంఘాన్ని బలోపేతం చేసుకుని రాజకీయ పరంగా, ప్రభుత్వాల పరంగా కుల సంఘాల పరంగా యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులను సాధించుకుందామని అన్నారు.. అనంతరం నాగుల పేట యాదవ సంఘ సభ్యులు మొత్తం 37 మంది సభ్యత్వం తీసుకోగా, వారికి జిల్లా మండల ఇంచార్జలు కల్లూరి దేవయ్య యాదవ్ , అరికంటి సాగర్ యాదవ్ , బర్ల మధు యాదవ్ , లతో కలిసి సభ్యత్వ రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు, సభ్యులు,జాల అంజయ్య యాదవ్, జాల మొండయ్య యాదవ్,మహేష్ యాదవ్, రాజం



యాదవ్,భూమేష్ యాదవ్, అంగ రాజలింగం యాదవ్, జక్కుల రాజారెడ్డి యాదవ్, మల్లేష్ యాదవ్, దానవేణి సంజీవ్ యాదవ్, మల్లేష్ యాదవ్,సంఘ భీమలింగం యాదవ్, సుమ యాదవ్, మానస యాదవ్, హన్మక్క యాదవ్ గంగ లక్ష్మి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వడదెబ్బ తగలకుండా ముందస్తు చర్యలో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సిబ్బంది మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ, ఎఎన్ఎం సుమలత,ఫీల్డ్ అసిస్టెంట్ సంఘవి పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

...తహసీల్దార్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

**మర్రిగూడ,24మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా ప్రజలకు ఎన్నికలముందుకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని,తక్షణమే మౌలిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.సోమవారం మర్రిగూడ మండల కమిటి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బి.శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏ పేదవానికి ప్రజా పాలన సంక్షేమ పథకాలు అందలేదని, ధరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదవారిని గుర్తించి ఇండ్లు ,ఇండ్ల స్థలాలు,పెన్షన్లు అందేలా చేయాలని కోరారు. అదేవిదంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,వరి



ఎండిపోయిన రైతులకునష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా, రుణమాఫీ, మండలంలో భూసమస్యలను పరిష్కరించాలని, సీలింగ్ ,భూములను గుర్తించి నిరుపేదలకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మర్రిగూడ మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య, సాల్వోజు రామలింగాచారి,దామెర లక్ష్మి,ఏరుకొండ రాఘవేంద్ర, సిద్దగోని మహేష్, పగిళ్ల మల్లేష్,పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

మర్రిగూడ,24మార్చి,ప్రభాతవార్త:



ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం మర్రిగూడ మండల ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై ర్యాలీ,స్లోగన్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు పైబడి జర్వం,ఆకలి మందగించడం,బరువు తగ్గడంవంటి లక్షణాలు ఉన్నట్లయితే మర్రిగూడ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని,వైద్యుల సలహా మేరకు ఉచిత తెమడ పరీక్షలు,ఎక్స్ రే చేయడం జరుగుతుందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు.అదేవిదంగా వ్యాధి నిర్ధారణ అయినవారికి ఉచితంగా మందులు అందజేయబడతాయని తెలిపారు.ఈ వ్యాధి ముఖ్యంగా షుగర్,బిపి పేషెంట్లకు,హెచ్ఐవి రోగులకు ,రైస్‌మిల్, బొగ్గుల బట్టీలలో ,కాటన్‌మిల్లులోపని చేసేవారికి,60 సంవత్సరాలు పైబడిన వారికి . ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, డా.దీపక్, డా.అరుంధతి, డా.విప్లవ,టిబి సూపర్వైజర్లు సైదులు,టిబి నోడల్ అధికారి ప్రేమ్‌కుమార్, ఎల్‌టి బాలమణి, నర్సింగ్ ఆఫీసర్ సత్యనారాయణ,స్టాఫ్‌నర్సులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ ఆర్గనైజేషన్ సంఘ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందిని మోతె బిందు ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. వీరికి ఉచిత ఆపరేషన్ కొరకై ఉచిత బస్సు సౌకర్యం ద్వారా రేకూర్తి లోని లయన్స్ క్లబ్ వారి కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాథుల శ్రీనివాస్ గారు ఉపాధ్యక్షులు మదనపల్లి భూమయ్య గారు క్యాషియర్ ఎదులాపురం లక్ష్మీనారాయణ గారు సహాయ కార్యదర్శి సంకోజి అశోక్ గారు మరియు కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కెసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్ధశ

....మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చింతపల్లి,24మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలోనే ఆలయాలకు మహర్ధశ వచ్చిందని దేవరకొండ మాజీ శాసన సభ్యులు, నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మతల్లి బ్రహ్మోత్సవాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ కమిటీ రవీంద్రకుమార్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలోనే ఆలయాలకు మహర్ధశ వచ్చిందని,సనాతన హిందూధర్మ పరిరక్షణ కోసం కెసిఆర్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికోసం, పున:నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కార్ కృషి చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపిటిసి కుంభం శ్వేత



శ్రీశైలంగౌడ్,కుర్మేడు పిఏసిఎస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, ప్రచార కార్యదర్శి వింజమూరిరవి,బిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్‌రెడ్డి,నాదిరి శ్రీశైలం, బాదేపల్లి పులిరాజుగౌడ్, ఆకుతోట నర్సింహ, సిమర్ల శ్రీనుయాదవ్, ఆరెకంటిమురళి, పందుల సత్తయ్య, కుంభం రామకృష్ణ,రవి,బొడ్డు శివ,సమీర్, సందీప్, ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటష్,తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కమీషనర్ గా మారుతీ ప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా మారుతి ప్రసాద్ కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా తన చాంబర్లో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా కమిషనర్ జాయిన్ కాగా కార్యాలయ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న కాసాల నర్సిరెడ్డి

చండూరు రూరల్,24మార్చి,ప్రభాతవార్త:

చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోగల శ్రీ రామలింగేశ్వర స్వామిని సోమవారం ప్రజా గాయకుడు,నల్లగొండ గద్దర్ కాసాల నర్సిరెడ్డి లక్ష్మి దంపతులు దర్శించుకొని స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి,ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్యారామలింగారెడ్డి,ధర్మకర్తలు బోయపల్లి రాములుగౌడ్, జిల్లా నరసింహ, కురుపాటి వెంకటమ్మ,కారువంగ నరసింహ శర్మ, ఆలయ అర్చకులు గిరిప్రసాద్ శర్మ,హరిప్రసాద్ శర్మ,తిరుతయ్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ్మపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు వడ గండ్ల వానకు దెబ్బతిన్న నల్ల ఎల్లారెడ్డి ఏలేటి రాజిరెడ్డి మొక్కజొన్న పంటలను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రైతులు అధైర్య పడవద్దు అని అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన వెను వెంటనే జిల్లా మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతు నాయకులతో మాట్లాడాను అని పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగింది అని అన్నారురైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు లక్ష్మీ ్మ పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ అతి త్వరలో పూర్తి అవుతుందని గత ప్రభుత్వ హయంలో నిధుల కొరతతో కొంత ఆలస్యం అయిందని అన్నారు కౌలు రైతులు రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు వారి వెంట నాయకులు ముస్కు ఎల్లారెడ్డి గడ్డం నారాయణ రెడ్డి నక్కల రవీందర్ రెడ్డి చెరుకు జాన్ బాల ముకుందం సత్తి రెడ్డి పురిపాటి రాజిరెడ్డి గర్వందుల గంగన్న అంకం సతీష్ రాజేశ్వర్ రెడ్డిఎ ఓ తిరుపతి ఎ ఈ ఓ హరీష్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-ప్లీనరీ సభను విజయవంతం చేయాలి**
**-ప్లీనరీకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ**

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్తెలంగాణ ఉద్యమకారుల ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, 25,000/ పెన్షన్లను అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్21 సికింద్రాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం రోజున ఉమ్మడి కరీంనగర్వరంగల్ రెండు రోజుల చైతన్య బస్ యాత్ర మోలాలి రాష్ట్ర కార్యాలయం నుండి బయలుదేరింది ఈ యాత్ర గజ్వేల్ సిద్దిపేట వేములవాడ,సిరిసిల్ల, జగిత్యాల అమరవీరుల స్తూపం వద్దకు చేరుకోగా, జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యలో ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర కమిటీ బృందం వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయవలసినటువంటి పరిస్థితి ఉందని వారు తెలపడం జరిగింది. వచ్చే నెల ఏప్రిల్ 21వ తేదీన జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ కార్యక్రమానికి జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ఉద్యమకారులు హాజరై యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాం. ఈ యొక్క ప్లీనరీలో భవిష్యత్ కార్యక్రమాలకు వేదికగా మారబోతుంది కాబట్టి తప్పకుండా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జగిత్యాల జిల్లా ఉద్యమకారులకు కోరుకోవడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగేల రవీందర్ రెడ్డి వైస్ చైర్మన్ రాగుల రాజు ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు కొండ్రా ప్రేమ్ నచుపల్లి రెడ్డి సిరికొండ సింగరావు రాజేష్ ఖన్నా పరకాల వేణు గోపాల్ జంగా గణేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఆశాల ముందస్తు అరెస్ట్

**ఆందోళనకు వెళ్లకుండా**
**ఆశాలను అడుకున్న పోలీసులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తమ డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణలోని ఆశ వర్కర్లు ఆరోగ్య కమిషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వగా జగిత్యాల జిల్లాలోని ఆశాలు, సీఐటీయు జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన ను జగిత్యాల టౌన్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి ముందస్తు అరెస్ట్ చేసీ సోమవారం మధ్యాహ్నం వదిలిపెట్టారు. హైదరాబాద్లోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయంలో నిరసన చేయడానికి వెళ్లకుండా ఆశా వర్కర్లను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారని ఈ పద్ధతి సరికాదని సి ఐ టియు జగిత్యాల జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన, ఆశా కార్యకర్తలు వసంత, సంధ్య, మంజుల, జలజ, లక్ష్మీ ్మ, మమత, విజయ, స్వరూప లు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సులోచన, ఆశ కార్యకర్తలు మాట్లాడుతూప్రస్తుతం ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం తక్కువ వేతనాన్ని ఇస్తుందని, దీంతో తమకు వేతనాన్ని కనీసం రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినందుకు ఆర్థిక భరోసా కింద రూ.50 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. ఇక మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబాలకు రూ.50 వేల సహాయం, విధుల్లో ఉండగా మరణించిన వారి కుటుం బాలకు మట్టి ఖర్చుల కోసం రూ.50 అందించాలని పేర్కొంటున్నామని వివరించారు. ఉద్యోగ భద్రతతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలంటూ ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడితే ప్రభుత్వం అడ్డుకోవడం సమంజసం కాదని సులోచన పేర్కొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




జగిత్యాల పట్టణం లోని గౌతమ హై స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారణి సోమవారం ప్రజావాణి లో బీసీ యువజన సంఘం అధ్యక్షులు బోగోజి ముఖేష్ కన్న కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూడలి వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అడ్మిషన్లను ప్రారంభించినామని, విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయం కు గురి చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన గౌతమ హై స్కూల్ యాజమాన్యం మీద చర్య తీసుకుని వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించగలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాము, ప్రకాష్ రాజు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మహాత్మాగాంధీ జాతీయ ఉపాది పథకం రాష్ట్ర కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు అకౌంటెంట్ అసోసియేషన్ క్యాలెండర్ ను జగిత్యల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ డి ఓ. మదన్ మోహన్, హెచ్ ఆర్ మేనేజర్ శ్రవణ్, ఫైనాన్స్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ సహాయకులు రమణ, డి.ఆర్.పి. నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, జిల్లా అధ్యక్షులు కోటి రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజనీ ప్రసాద్, భాను, శేఖర్, రమ్య, సరిత,, రజనీ, రాజేందర్,, మాధవి మరియు డి.ఆర్.డి.ఏ. సిబ్బంది పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# పలు రూరల్ గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు తక్కళ్ళపల్లి సోమన్ పల్లె సంఘం పల్లె హబ్సిపూర్ లలో అకాల వర్షాలతో కుప్పకూలిన మక్క పెరండ్లను పరిశీలించి రైతులను జరిగిన పంట నష్టాన్ని అడిగి తెలుసు కున్నారు సంబంధిత అధికారులు అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారని జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఊపిరి ఓటు హక్కు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ప్రజాస్వామ్యానికి ఊపిరి ఓటు హక్కు వినియోగం అని ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల లో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే ప్రత్యేకంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అదేవిధంగా ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా యువతరం ఎన్నికల్లో ముందుండాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం లోనే కాదు రేపు మంచి నాయకులుగా ఎదగాలని అలాగే విద్యార్థులందరి చే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కే మల్లికార్జున్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తా సమీపంలో ఆరుముళ్ల లింగం తల్లి బుదవ్వ మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. వారి వెంట. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ్ర జగన్ మాజీ కౌన్సిలర్ పద్మ సింగరావు తదితర నాయకులు ఉన్నారు.

# ప్రజలకు విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రజలకు విద్య,వైద్య సౌకర్యాలు కల్పించాలని, అందులో భాగంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాల భవనాలు పునర్నిర్మాణం చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలు జరుగు తున్న సమయంలో సోమవారం అసెంబ్లీలో కోరుట్ల నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను లెవనెత్తినట్లు ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.విద్య, వైద్య సమస్యల పరిష్కారం గూర్చి ప్రతిసారి



విజ్ఞప్తి చేస్తున్నానని..నన్ను చూసి కాంగ్రెస్ వాళ్లు నవ్వుతున్నారని ,ఎప్పుడు చూసినా స్కూల్స్, హాస్పిటల్ గురించి మాట్లాడుతాడని నవ్వుతున్నారని తెలిపారు. అందులో భాగంగామెట్ పల్లి పట్టణంలో గల జిల్లా పరిషత్, ఉర్దూ మీడియం స్కూల్ భవన నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయిందని, మిగతా నిధులు మంజూరు చేసి పూర్తి చేయలని కోరారు.అలాగే మెట్ పల్లి, కోరుట్ల పట్టణలలో గల ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం మధ్యలోనే ఆగిపో యిందని,ఈ విషయం ప్రతిసారి అసెంబ్లీలో వివరిస్తున్నానని దానికి సరిపడా నిధులు మంజూరు చేసి హాస్పిటల్ భవనాలను పూర్తి చేయాల్సిందిగా కోరారు.కోరుట్ల, మెట్ పల్లి పట్టణాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్స్ 80!! పూర్తయిందని మిగత పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు.రాష్ట్రంలోనే మొదటిసారి మెట్ పల్లి, కోరుట్ల పట్టణాలలో గల జర్నలిస్టులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు నిర్మించామని,అవి ఇంకా జర్నలిస్టులకు అలాట్మెంట్ కాలేదని, వాటిని తొందరగా అలాట్మెంట్ అయ్యేలా చూడాలని రెవెన్యూ మంత్రిని కోరారు.ఉర్దూ మీడియం జూనియర్ లెక్చరర్ పోస్టులు 59 ఖాళీగా ఉన్నాయని, అండర్ రూల్ 22 హెచ్2లో ఆ సీట్స్ రిసర్వ్ అయ్యి ఉన్నాయని అవి డిరిజర్వ్ చేస్తే ఓపెన్ కేటగిరిలో మైనార్టీ సోదరులకు ఉపయోగపడతాయని తెలిపారు.



## మెట్‌పల్లి వార్త

## ఇసుక రీచ్ రద్దుకై కలెక్టర్ కు వినతి

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మండలం లోని ఆత్మకూర్ గ్రామ పెద్దవాగులో ఇసుక రీచ్ వల్ల గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని,రీచ్ ను రద్దుచేయాలని ఆత్మకూర్ గ్రామ ప్రజలు జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.అలాగే గ్రామంలో అటవీశాఖ భూములకు హద్దులు గుర్తించాలని, గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని వినతిపత్రం అందచేసినట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా త్రాగు, సాగు నీటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, మా గ్రామానికి పైన రాళ్ల వాగు ఉన్నది, కాని దీని నుండి మా గ్రామానికి ఎటువంటి నీరు రానివ్వడం లేదని, క్రింద వరద కాల్వ ఉన్నాగాని అక్కడి నుండి కూడా ఎటువంటి ప్రయోజనం లేదని వినతిపత్రం లో పేర్కొన్నారు.ఇకనైనా అధికారులు మా ఊరిలో ఏర్పాటు చేసినటువంటి ఇసుక రీచ్ రద్దుచేయాలని,లేదంటే గ్రామంలో మాకు మరింత తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడి, భూగర్భ జలాలు అడుగంటి పోయి త్రాగు నీరుకు, సాగు నీరుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని కలెక్టర్ కు విన్నవించారు.కావున మా ఊరిలో ఏర్పాటు చేసినటువంటి ఇసుక రిచ్ ని రద్దు చేస్తూ మాకు న్యాయం చేయగలరని మని.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

**- మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.అనిల్ కుమార్**

**- సిఐ బాధ్యతల స్వీకరణ**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు.మెటుపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆయన సోమవారం మెటుపల్లి పోలీసు సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మెట్ పల్లి సర్కిల్ ప్రజలకు ఆయన కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు..ప్రజలకు ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా యువకులు అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు.మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చని, ప్రజల సహకారంతో మెట్‌పల్లిలో శాంతిభద్రతలను పరిరక్షి ంచడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని సిఐ అనిల్ కుమార్ తెలిపారు.

## లింగాపూర్ లో దొంగల బీభత్సం

**తాళం వేసిన ఇండ్లు దొంగల టార్గెట్**

**పోలీసుల గస్తీ నిర్వహించాలి, మండల ప్రజల వినతి**

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని లింగా పూర్ గ్రామంలో ఆది వారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించి తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దాదాపు 8 ఇండ్లలో చోరీకి పాల్పడి నగదు బంగారం వెండి ఎత్తుకు పోయినట్లు గ్రామస్తులు, బాధితులు బోరునా విలపిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడారు. లింగాపూర్ గ్రామంలో కొన్ని కుటుంబాలు తీర్థయాత్రలకు, జాతర్లకు, ఇండ్లకు తాళం వేసి వెళ్లగా, అది గమనించిన గుర్తు తెలియని దొంగలు తాళం వేసిన ఇండ్లను ఎంచుకొని ఒక్కరోజు రాత్రి 8 ఇండ్లలో చోరీకి పాల్పడి ఇండ్లలోని బంగారం వెండి నగదును ఎత్తుకెళ్లాగా, కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించడంతో ఆధారంగా నమూనాలను సేకరించి , పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదుకు దర్యాప్తు నిర్వహించి 1. కవ్వ మన్నెమ్మ ఐదు తులాల పావు బంగారం, 13 గ్రాముల వెండి2. దేవుడి రాజయ్య బైకు 20000/3. కవ్వ బుచ్చమ్మ 4000 క్యాష్‌వన్ గ్రామ్ గోల్డ్ (పుస్తెలు)4. నాగండ్ల శ్రీలత 12 గ్రాముల బంగారం 20 తులాల వెండి5. చింత సరిత పదివేల నగదు ,40 తులాల వెండి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు అసలు రాత్రి వేలల్లో పోలీసుల గస్తీ నిర్వహించి దొంగ తనాలను అరికట్టి, దొంగల గుట్టు రట్టు చేసి, చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు ఇకముందు మండలంలో పునరావృతం కాకుండ ప్రత్యేక చర్యలు తీసుకొని, సామాన్య పేద కుటుంబాలను ఆదుకోవాలని, మండల ప్రజలు కోరుచున్నారు.

## ఇంద్రజాలికులు మేజిక్ హరికి ఉగాది పురస్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖనికి చెందిన ఇంద్రజాలికులు మేజిక్ హరి ఉగాది పురస్కారం అందుకున్నాడు. విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవ కళాబృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇంద్రజాలికులు మేజిక్ హరికి ఉత్తమ మెజీషియన్ ఉగాది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. దాదాపు 40 సంవత్సరాలుగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోనేకాక పలు రాష్ట్రాలలో తన ఇంద్రజాల ప్రదర్శనలతో అలరించినందుకుగాను హరికి ఈ పురస్కారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, కొమ్మ కుమార్ యాదవ్, సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్, కార్యక్రమ నిర్వాహకులు తుమ్మల విజయ్, పులిపాక దేవేందర్, వీర్ల ప్రశాంత్, దాసరి రామస్వామి, జబర్దస్త్ ఫేమ్ వర్షిణి, యూ ట్యూబ్ నటి సీతామాలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, మెజీషియన్ శశి ఇంద్రజాలం ఆకట్టుకున్నాయి. మేజిక్ హరి పురస్కారం అందుకోవడం పట్ల రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డికి కాంగ్రెస్ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. గోదావరి నదిలో నీరు నిలువ లేకపోవడం గురించి మేడిగడ్డ బ్యారేజ్‌పై ఎన్‌డిఎస్ఎ నివేదిక, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిఏజి నివేదిక ఆధారంగా శాస్త్రీయ పరమైన చర్చకు రాకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేయడాన్ని ఖండిరచారు. చిత్త శుద్ధి ఉంటే శాస్త్రీయ పరమైన చర్చకు రావాలని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.

## నేడు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:

నేడు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నేడు ధర్నా నిర్వహించడం జరుగుతుందని నాయకులు ఎం.రామాచారి, ఎన్.శంకర్ తెలిపారు. రామగుండం కార్పొరేషన్‌లోని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని, డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని, ప్రభుత్వ భూమిలో ఇండ్లునిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి పాల్గొంటారని, నేడు ఉదయం ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ఆయనకు స్వాగతం పలికి, బైక్ ర్యాలీతో గోదావరిఖనికి వచ్చి, కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందని, అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.బిక్షపతి, జి.లక్ష్మారెడ్డి, పి.నాగలక్ష్మి ్మ, కాదాసి మల్లేష్, తుంగపిండి మల్లేష్ తదితరులున్నారు

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 27న వాహనాల బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఒక ఆటోతో పాటు 15 ద్విచక్రవాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. వాహనాల వేలంలో పాల్గొనదలచిన వారు ఒక్కో వాహనానికి రూ.20వేల చొప్పున విడివిడిగా ఆరోజు ఉదయం 10 గంటల లోపు డిపాజిట్ చేయాలని కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## ఆశవర్కర్ల పనికి భరోసా కల్పించలేని ప్రభుత్వాలు

*వీర్నపల్లి ప్రభాత వార్త*

వీర్నపల్లి మండలంలో సోమవారం రోజు ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని ఆశ కార్యకర్తలను వీర్నపల్లి మండలంలో ప్రభుత్వాం పోలీసులతో అక్రమ అరెస్టు చేయించడం జరిగింది ఈ అరెస్టుల ద్వారా ఆశవర్కర్ల ఉద్యమాలను ఆపలేరని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మద్దత్తు తెలియజేశారు ఈ సందర్బంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ 18000 ఇవ్వాలని ఫిక్స్డ్ వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని పని బారాన్ని తగ్గించాలనే సమస్యల పరిస్కారం కోసం సమావేశానికి హైదరాబాద్ వెళుతుంటే అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారి పట్ల అమానుషంగా ప్రవర్తించడం సరైనది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు, ఆశ కార్యకర్తలు అనిత స్వప్న మంజుల చంద్రఖల, సువర్ణ, సుజాత లావణ్య, ప్రేమా లత, సావిత్రి, సీ వ౼, నవత, సరిత రజిత తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

*తంగళ్ళపల్లి ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె, చిన్న లింగాపూర్, అంకిరెడ్డి పల్లె గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ చెక్కుల మంజూరు కి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టోనీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, బైరినేని రాము, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరిశ్రమలు, ఫ్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆత్మకూరు నాగరాజు, యూత్ అధ్యక్షులు మందాటి రమేష్, నక్క రవి, నక్క సురేష్, మందాటి దేవయ్య, నాగండ్ల స్వామి, గుండి శ్రీనివాస్, తక్కల వేగం, గొర్రె రాజు, గుర్రం రవీందర్ రెడ్డి, బోలవేని అనిల్, రెగుల ఎలయ్య, పిట్ల పర్శరములు, వంతడుపుల బాలరాజు, బోలవేనీ హరీష్, తదితరులు పాల్గొన్నారు..

## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త.*

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు .అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా డిమాండ్ల సాధన కోసం సోమవారం హైదరాబాద్ వెళ్తున్నారని సమాచారం తో అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం చెల్లించాలని కోరడం తప్పు కాదని తెలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. నిర్బంధాలతో ప్రభుత్వం మనుగడ సాధించడం కష్టమని పేర్కొన్నారు . న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆశా కార్యకర్తలు కోరారు.

## 8 మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త.*

ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 8 మందికి కారుణ్య నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు సోమవారం అందజేశారు. కర్ర సాత్విక, తాటికొండ శ్రీజ, అనగందుల వెంకటేష్, ఆరుట్ల మధునాల స్నేహ, ఎస్ వెన్నెల, తీగల మంజులత, మల్లారపు సహజ, వోలాద్రి రక్షి తకు నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేసి, అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. వారి విద్యా అర్హతలు, వృత్తి నైపుణ్యం ఆధారంగా నియామకాలు చేశారు. తమకు కొలువులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగాలు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతునికి 5 వేలు అందించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

*ముస్తాబాద్ మార్చ్ 24 ప్రభాత వార్త*

ముస్తాబాద్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన అన్నవేని సత్యం అకాల మరణం చెందాడు ఆ కుటుంబ పోషించే వ్యక్తి మృతి చెందడంతో భార్య పిల్లలు అనాధలయ్యారు వారి కుటుంబానికి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5 వేలు రూపాయల ఆర్థిక సాయం అందజేసి ఎవరైనా దాతలు ఉంటే నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ముదిరాజ్ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ , ప్రధాన కార్యదర్శి పిట్ల విట్టల్, గొడుగు శంకర్, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు, జాల బిక్షపతి, శ్రీకాంత్, నర్సింలు, రాజ మల్లయ్య, విద్యాధర్, బిక్షపతి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందు ప్రజల అవసరాలు తర్వాతే ఏదైనాప ఎం సి వైస్ చెర్మన్ లక్ష్మన్,,,

*వీర్నపల్లి ప్రభాత వార్త*



గత కొన్ని రోజులుగా మండల కేంద్రంలో ప్రజలు త్రాగునీటి సమస్యతో బాధపడుతున్నారని తెలుసున్న వీర్నపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్ అధికారులతో మాట్లాడి కలెక్టర్ నిధులతో బోర్ వేయించి తన సొంత పనులు ప్రక్కన పెట్టి బోర్ మోటార్ పైపులు తీసుకురావడానికి వెళ్లడం జరిగింది ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రతి రాజకీయ నాయకుడికి ముందు ప్రజల అవసరాలు చూసి తర్వాత తన పనులు చూసుకోనే ఉత్తమ గుణం ఉండాలని అన్నారు

## పాఠశాల విద్యార్థులకు కళ్ళ అద్దాలు పంపిణీ

*ఇల్లంతకుంట, ప్రభాత వార్త*

రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలో చదువుత
౼న్నవిద్యార్థులకు సోమవారం కళ్ళ అద్దాలు అందించారు. ఆర్ బి ఎస్ కె ఆద్వర్యంలో పిల్లలకు డాక్టర్ గౌస్ పాషా ముందుగా పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమంలో ప్రిన్సిపాల్ జి. గంగాధర్, ఫార్మాసిస్ట్ అర్చన, ఏ ఎన్ ఎం రేణుక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కలసిన జిల్లా ఎస్పీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ప్రేమలత ను సోమవారం కోర్ట్ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ బి గితే మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్క అందజేశారు .ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలతో పాటుగా ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించి నేరస్థులకు శిక్షలు పడే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు.

## రాజన్న సిరిసిల్ల ఐడిఏ అధ్యక్షుడిగా డాక్టర్ పి.రాజు

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*



ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) అధ్యక్షుడిగా డాక్టర్ రాజు ప్రమాణ స్వీకారం చేశారు . డాక్టర్ సతీష్ కుమార్ కార్యదర్శిగా, డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ఐడీఏ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దీ వి స్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి. చలపతిరావు, ట్రెజరర్ డాక్టర్ డి. నవీన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డి ఏ రాష్ట్ర అధ్యకుడు మాట్లాడుతూ వృత్తిపరమైన అభివృద్ధిని పెంపొందించడానికి, నోటి ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించడానికి మరియు సమాజానికి అంకితభావంతో సేవ చేయడానికి మీరంతా కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శివరామకృష్ణ, డా. పూర్ణచందర్, డా. గోపీకృష్ణ, డా. కె. రాజేందర్, డా. సిహెచ్. సంతోష్, డా. ఎం. రాజేందర్, డా. నరేష్, డా. ఓం బ్రహ్మం, డా. వెంకటేష్, డా. వంశీ, డా. ఎ. సంతోష్, డా. విజయకుమార్, డా. రమ్య, డా. స్నేహ, డా. ఆకాంక్ష, డా. స్రవంతి, డా. ప్రియాంక, డా. గీత, డా. త్రిసంధ్య, డా. లహరి, డా. చందన, డా. నిఖిత, డా. జయశ్రీ, డా. శిల్ప పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ గణేష్

*. ముస్తాబాద్ మార్చ్ 24*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను ఎస్ఐ గణేష్ పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని పోలీసులకు ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎస్ఐ గణేష్, సూచించారు. వారి వెంట కానిస్టేబుల్ భూమయ్య కాసిం మంజుల. సిబ్బంది ఉన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

*,,వీర్నపల్లి ప్రభాత వార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తాండ గ్రామంలో సోమవారం రోజు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు ఇట్టి ఆలయ భూమి పూజ కార్యక్రమనికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్, మాజీ సర్పంచ్ భూక్య జగ్మాల్ నాయక్, బానోత్ రాజు, మాలోత్ గంగారం, భూక్య పర్శరాం, బానోత్ రాజు, మాలోత్ మోహన్, బానోత్ సంగు, బానోత్ శ్రీనివాస్, మాలోత్ నవీన్, బానోత్ సిన్యా, భూక్య రాజు, భూక్య రమేష్, బానోత్ జ్యోతి, భూక్య దర్శింగ్ ఆంజనేయస్వాములు రంగంపేట చిన్న కాశీరం, రాయిని కాశీరం, జగదాంబ సేవాలాల్ మహారాజులు, రంగంపేట ఆంజనేయస్వాములు రంగంపేట, ఎర్రగడ్డ తండా గ్రామల పెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

*ముస్తాబాద్ మార్చ్ 24 (ప్రభాత వార్త)*

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ సచివాలయాన్ని ముట్టడికి పిలిపించిన ఆశ వర్కర్లను ముస్తాబాద్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని వాళ్లని అరెస్టు చేశారు .ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మాకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఉద్యోగ భద్రత. ప్రమాద బీమా. కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ మంజుల, దేవిక, జ్యోతిలక్షి ౖ, నవిత, లక్షి ౖ, పాల్గొన్నారు.



# అర్హతలు లేకున్నా గ్రామాల్లో ఆర్ఎంపి.. పిఎంపీల పేరుతో వైద్యం

- వైద్య విద్య లేకున్నా ప్రిస్క్రిప్షన్లు
- రోగాలు తగ్గడమేమో కానీ కొత్త రోగాల బారిన.....
- తూతూ మంత్రంగా తనిఖీలు
- మామూలుగా తీసుకుంటున్న అధికారులు
- చోద్యం చూస్తున్న ఆరోగ్య జిల్లా వైద్య యంత్రాంగం

ప్రభాతవార్త ఎలిగేడు:





అర్హత లేకుండా గ్రామాలలో ఆర్ఎంపి, పిఎంపీల పేరుతో వైద్యం చేసే పలువురు తమ స్థాయిని మించి వైద్యాన్ని గ్రామీణ అమాయక ప్రజలపై ప్రయోగించడంతో ఉన్న రోగం నయం అవడం ఏమో కానీ ప్రజలు కొత్త రోగాల బారిన పడుతూ ఆ రోగాన్ని నయం చేసుకునేందుకు జిల్లా ఆసుపత్రులకు వెళ్లి లక్షల్లో ఖర్చు పెట్టుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలుగా పిఎంపీలుగా చలామణి అవుతూ అమాయక ప్రజలను చికిత్స పేరుతో తమ ఇష్టానుసారంగా వైద్యం అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవలసిన జిల్లా వైద్యాధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం రిజిస్టార్ మెడికల్ ప్రాక్టీషనర్ ఎంబీబీఎస్ చేసిన వారు మాత్రమే మందుల చీటీ రాయాలని నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామాల్లో ఆర్ఎంపి పిఎంపీలు చీటీలు రాస్తూ ప్రజల రోగాలు జీవితాలతో చెలగాట మాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స అందించే వారిని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ వీరు గ్రామీణ ప్రాంతాల్లో జ్వరం వస్తే చూడడం పారాసిటమాల్ మాత్రలు ఇవ్వడం వరకే పరిమితం కావాలి మందుల చీటీలు రాయడం ఇంజక్షన్లు వేయడం సైలెనుల్ పెట్టడం చేయరాదు .అధికారుల నిర్లక్ష్యంతో ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాలలో ఆర్ఎంపి డాక్టర్లుగా చలామణి అవుతూ మెడికల్ షాపులు నిర్వహిస్తూ వైద్యం అందిస్తున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఆర్ఎంపి పిఎంపి లతో పెద్దపెద్ద బోర్డులు పెట్టుకొని వైద్యం అందిస్తున్నారు. తెలిసి తెలియని మాత్రలు ఇవ్వడం వల్ల ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు ఆర్ఎంపీలు ఇష్టాను రీతిన యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్స్ అధిక డోసులు ఇవ్వడం వల్ల ప్రజల్లో యాంటీ మైక్రో బి ఎల్ స్టన్స్ వల్ల శరీరం మొద్దు వారి ఇతర రోగాలకు ఏవైనా మందులు ఇచ్చిన పని చేయని పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .జాతీయ వైద్య కమిషన్ నిబంధనలను తుంగలో తొక్కి ఆర్ఎంపి పిఎంపీలే పక్కనే క్లినిక్లను పెట్టుకొని తాము రాసిన మందులను తమ మెడికల్ షాపుల్లోనే అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని వాదనలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేసే ఆర్ఎంపి పీఎంపీలకు వృత్తి నైపుణ్య సర్టిఫికెట్స్ ఉన్నాయా క్లినిక్లు నడిపే అనుమతులు ఉన్నాయా అని తనిఖీలు చేయవలసిన వైద్య సిబ్బంది మండలంలో దీపం పెట్టి వెతికిన కనపడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి. ఈ విషయమై జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నను వివరణ కోరగా నిబంధనలు అతిక్రమించి మెడికల్ షాపులు క్లినిక్లు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ , శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## -137 దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝ 137 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలేషియా కరాటే టోర్నమెంట్‌కు
# ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

- హాసినిని అభినందించిన కళాశాల అధ్యాపక బృందం
- మలేషియా కరాటే ఛాంపియన్ షిప్‌లో ఆడనున్న హాసిని

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్లో ఎంపిసి 2వ సంవత్సరం చదువుతున్న మెట్టు హాసిని కరాటే ఛాంపియన్ షిప్‌కు ఎంపికైంది. మలేషియాలో నిర్వహించనున్న కరాటే ఛాంపియన్ షిప్‌కు హాసిని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కేసరి తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన హాసిని ప్రస్తుతం మంథనిలో నివాసముంటున్నారు. ఆమె భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

## అధికారికంగా గుర్తింపు
# కల్పించేలా శిక్షణ అందించాలి

కోవిడ్‌లో ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులే
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:



వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా ఆర్ఎంపి పి.ఎం.పి లకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, ఆంజనేయులు,మురళి,రాజేష్,గుమ్మడి సంతోష్,అశోక్,ఆర్.ఎం.పి పిఎంపీల మండల అధ్యక్షులుగా చెలిమెల మల్లేష్,ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సామీర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి
సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే విజ్జన్న వినతి పత్రం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఈనెల 21న కురిసిన అకాల రాళ్ల వర్షం, వడగండ్ల వాన పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రైతులు పంట నష్టపోయారని, వారికి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని, అందుకు నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వినతి పత్రం అందించారు. హైదారాబాద్ లో అసెంబ్లీ హాల్లో సీఎం ఛాంబర్ లో సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పెద్దపల్లి నియోజకవర్గంలో పంట నష్టం, రైతులకు పరిహారం చెల్లింపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 2 మండలాల్లోని 11 గ్రామాల్లో 1035 మంది రైతులకు చెందిన వరిపంట దెబ్బతిందని, 6 మండలాల్లోని 28 గ్రామాల్లో 828 మంది రైతులకు చెందిన 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు వర్షం వల్ల నష్టం వాటిల్లిందని సీఎంకు తెలిపారు. ఒక మండలంలోని గ్రామంలో 30 మంది రైతులకు సంబంధించి 20 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులతో పంటనష్టం సర్వే చేయించి ప్రాథమిక అంచనా రూపొందించామని పేర్కొన్నారు. తాను స్వయంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని పంటపొలాలు, మొక్కజొన్న చేన్లు, కూరగాయల తోటలను పరిశీలించి పంట నష్టంపై అధికారులతో సమీక్షి ంచానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంటలు నష్టపోయారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటనష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. ఇందుకు గాను దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. అవసరమైన మేరకు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకుంటామని అభయమిచ్చారని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. నష్టపరిహారం తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు తొందరలోనే పరిహారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.

# గణిత ఒలంపియాడ్ లో అల్ఫోర్స్ విద్యార్థులకు పతకాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని, తద్వారా వారు అందులో నైపుణ్యం సాధించి నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థులకు జోనల్ స్థాయి గణిత ఒలిపియాడ్ లో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేష్ణాత్మకంగా తెలుపాలన్నారు. వివిద అంశాల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పించి, విషయాలను తెలియ పర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తూ విజయం సాధింపచేస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో యస్.ఓ.యఫ్ వారు నిర్వహించిన జోనల్ స్థాయి గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన జతిన్ సిద్దార్థ్ 4వ తరగతి, సాయి విగ్నేశ్ 4వ తరగతి, పి.మాయాంక్ పేరటి 5వ తరగతి, ఎ.విహాన్ క్రిష్ణ 5వ తరగతి, జోయెల్ దేవిన్ 65 తరగతి, బి.కార్తికేయ 6వ తరగతి, తన్మయి బొల్లి 7వ తరగతి, అవంతిక తిపిరెడ్డి 7వ తరగతి విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలవడమే కాకుండా బంగారు పతకాలు సాధించి అత్యధిక సంఖ్యలో జోనల్ స్థాయిలో చాలా ప్రశంసనీయమైన ఫలితాలను సాధించారని వెల్లడించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ లోకి చేరిన సుందరగిరి యువకులు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో బీఎస్పీ పార్టీలోకి గ్రామానికి చెందిన ఎలగందుల శ్రవణ్ తో బాటు మరో కొంతమంది యువకులు చేరినట్లు పార్టీ సీనియర్ నాయకులు మారపల్లె సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా యువకులను పార్టీలోకి సీనియర్ నాయకులు మార పల్లె సుధాకర్, పార్టీ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ సాదరంగా కండువాకప్పి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి దేశంలోని అన్ని పార్టీలలో బహుజనులకు న్యాయం చేసే పార్టీ, వారి హక్కుల కొరకు పోట్లాడే పార్టీ బి ఎస్ పి పార్టీ ఒకటే అని మాట్లాడటం జరిగింది. యుగ పురుషుడు కాన్సిరాం, జ్యోతిబాపూలే, బాబు అంబేద్కర్ ఆ మహనీయుల సిద్ధాంతాలతో భారతదేశానికి గుండెకాయ లాంటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో బహుజనులను చైతన్యపరిచి నాలుగుసార్లు బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. దేశంలో అన్ని రాష్ట్రాలు, దేశం కూడా లక్షల కోట్ల అప్పుల లో ఉన్న ఇప్పటికి కూడా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మిగులు బడ్జెట్ తో అక్కడ ప్రజల మీద రూపాయి అప్పు లేకుండా పరిపాలన చేసిన ఘనత బీఎస్పీ పార్టీకే దక్కుతుంది. కావున యువత ఈ సందర్భంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి తలకాయకు రెండు లక్షల 40 వేల అప్పు ఉన్నది. ఇక్కడ సోమరిపోతులను తయారు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన చేసిన విధానాన్ని ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేయాలని, దేశ ప్రధాని మోదీ ప్రభుత్వం చేసిన ప్రస్తుత దేశపు కోట్లాది రూపాయల అప్పు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని చూసి ఆలోచన చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, మారేపల్లి సుధాకర్ సుధాకర్, ఎలగందుల శ్రవణ్, దివాకర్, ప్రశాంత్, శ్రీనివాస్, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇసుక దోచుకునేందుకు కాళేశ్వరాన్ని ఎండబెట్టారు**

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**


గోదావరిఖని, ప్రభాతవార్త:






కుట్రపూరితంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన నీటి కొరతతో ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న పరిస్థితులు ఉండగా, ఎండలు ఎక్కువ కొడుతుండటం వల్లనే పంటలు ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతుందని అన్నారు. శాసన సభలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కాళేశ్వరం ప్రాజెక్టు విలువ తెలియజేశామని, ఎన్‌డిఎస్‌ఎ నివేదికలు కూడా కాళేశ్వరం సురక్షి తం అని తేల్చి చెప్పిందని, ఈ క్రమంలో నీళ్ళు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాంది కదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజీని రిపేరు చేయకుండా ఎందుకు ఎండబెడుతున్నారని ప్రశ్నించారు. ఓ వైపు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం సేఫ్ అంటున్నారని, వర్షా కాలంలో 8 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ నిలిచిందని అన్నారు. గేట్లు ఎత్తిన కారణంగా గోదావరిలో నుంచి రోజూ 2 టిఎంసిల నీరు సముద్రంలో వృథాగా కలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో సిఎంగా కెసిఆర్ హయాంలో గోదారి నిండుకుండలా ఉందని, ఇప్పుడు ఎడారిలా మారిందని, రామగుండంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు వెళ్లి గోదారి చూస్తే వారికే తెలుస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు చేతకాని తనంతో రైతులను ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2 కోట్ల 90 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోచుకునేందుకు కాళేశ్వరాన్ని ఎండబెట్టారని, రైతులు చస్తే మాకేంటి, ఇసుక అమ్ముకోవాలే అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేడిగడ్డ రిపేర్ చేయించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సాగు, తాగు నీటి కష్టాలు తీర్చడానికి అపరభగీరథునిగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కెసిఆర్ నిర్మించారని, ప్రస్తుతం కాళేశ్వరం ఎండబెట్టి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో చెప్పిన అబద్ధాలను నిజం చేయడానికే గోదావరిని ఎండబెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలను వివరించడానికి 180 కిలో మీ పాదయాత్ర చేశామని అన్నారు. పాదయాత్ర విజయవంతం అవడాన్ని చూసి కాంగ్రెస్ నేతలు తట్టుకోవడం లేదని అన్నారు. పాద యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరితోపాటు పలువురు నాయకులున్నారు.

# కరీంనగర్ వార్త



## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు డిసిపియు పిఓ శాంత తెలిపారు. సోమవారం కొత్తపల్లి ఎంపీడీవో జై శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించామన్నారు. బాల కార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దాలని సభ్యులు తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపియు సిబ్బంది బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరసింహయ్య, ఎంఈఓ ఆనందం, ఎస్ హెచ్ ఓ మహేష్, ఏ ఎల్ వో రఫీ, సూపర్వైజర్ అరుణ, డి సి పి యు సిబ్బంది స్వప్న,ప్రియాంక పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈచలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పనుల కోసం, ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించేందుకు కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఉద్యోగుల సంఘం నాయకుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లాలో జరుగుచున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం మూడవ రోజు ఇంగ్లీష్ పేపర్ 67 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 11845 విద్యార్థులకు గాను 11839 విద్యార్థులు హాజరైనారు 06 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.95!! సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన 02 పరీక్ష కేంద్రాలలో 27 విద్యార్థులకు గాను 25 మంది విద్యార్థులు హాజరైనారు. వీరి హాజరు శాతము 85.19!!. సోమవారం రోజున జిల్లా కలెక్టర్ జగిత్యాల ఒకటి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి జగిత్యాల ఆరు పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయ పరిశీలనాధికారి ఎ సి జి ఈ ఓ/ఓ జగిత్యాల డి ఈ ఓ రెండు పరీక్షా కేంద్రాలను సందర్శించినారు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడినది

## పట్టణాభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలి

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణాభివృద్ధి కోసం ప్రజలు సహకరిం చాలని మున్సిపల్ కమిష నర్ కల్లెడ రాజశేఖర్ అన్నారు. ధర్మపురి మున్సి పల్ నూతన కమిషనర్ గా సోమవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన విషయంలో ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. వావిలాల గ్రామంలోని పుర వీధులలో టిబి అంతం మన అందరి పంతం. టిబి రహిత సమాజాన్ని నిర్మిద్దాం. టిబికి పరీక్షలు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టిబి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. ఎవరికైనా రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పై



అవగహన కల్పించారు. వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి, టిబి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దు గేరోజ్, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమ కుమారి, స్టాఫ్ నర్స్ సాయి కుమార్, ఏఎన్ఎం రమ, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, ఆశా కార్యకర్తలు సుమలత, రమ, మణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరుసగా మూడవసారి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన పడిదం దేవేందర్ రెడ్డి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



వరల్డ్ టిబి డే ను పురస్కరించుకొని టిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం ఆధ్వ ర్యంలో హైదరాబాద్ లో సోమ వారం జరిగిన కార్య క్రమంలో జమ్మికుంట టిబి సూపర్ వైజర్ పడిదం దేవేందర్ రెడ్డి సీనియర్ టిబి ట్రీట్‌మెంట్ సూపర్ వైజర్ వరుసగా 3వ సారి రాష్ట్ర స్థాయి అవార్డు కు ఎంపిక అయ్యారు. 2015 సంవత్సరం నుండి జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో టిబి పేషంట్స్ కు మెరుగైన సేవలు అందిస్తూ టిబి వ్యాది నిర్మూలన కొరకు చేస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. వీరిని రాష్ట్ర స్థాయి అవార్డ్ కు ఎంపిక చేయడం పట్ల పలువురు స్థానిక వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సర్వే నెంబర్ 647 లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని కలెక్టర్ కు వినతి పత్రం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 647 సర్వే నెంబర్ లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని 633 సర్వే నెంబర్లు దొంగ పట్టా చేయడం జరిగిందని, దానిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కార్యక్రమంలో అమ్మ వెంకటేష్ యాదవ్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

## హుజురాబాద్ లో ఆశా కార్యకర్తల అరెస్ట్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*



అసెంబ్లీ ముట్టడికి ఆశ యూనియన్ పిలుపునివ్వగా హైదరాబాద్ కు వెళ్లకుండా ఆశా కార్యకర్తలను తెల్లవారుజామున అడ్డుకొని హుజురాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ ఉపాధ్యక్షురాలు కాళేశ్వరపు పుష్పలత మాట్లాడుతూ... ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కనీస వేతనం 18 వేల రూపాయలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశ వర్కర్లకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు అందించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో కాళేశ్వరపు పుష్పలత, తునికి విమల, కవిత, కొక్కుల సునీత, స్వరూప, శారద లు ఉన్నారు.

## ప్రపంచ టిబి నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో టిబి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు టిబి గురించి వివరిస్తూ.... ఇది బ్యాక్టీరియా వల్ల కలిగే అం టువ్యాధి అని, ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని చెప్పారు. టిబి ఉన్నవారు దగ్గినప్పుడు, తమ్మినప్పుడు, ఉమ్మి వేసినప్పుడు ఇది గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని తెలిపారు. ప్రపంచ జనాభాలో దాదాపు పావు వంతు మంది టిబి బ్యాక్టీరియాతో బాధపడుతున్నారని, టిబి లక్షణాలు దీర్ఘకాలిక దగ్గు, ఛాతిలో నొప్పి, బలహీనత, అలసట, బరువు తగ్గుట, జ్వరము, రాత్రిపూట చెమటలు పట్టుట వంటి ఈ లక్షణాలు రెండు వారల కన్నా ఎక్కువ ఉన్నవారు టిబి గా భావించి పరీక్షల ద్వారా నిర్ధారణ చేసుకొని క్రమం తప్పకుండా మందులు వాడితే తప్పకుండా టిబిని నివారించవచ్చని తెలిపారు. మండలంలోని ఇతర సబ్ సెంటర్లలో కూడా టిబి అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ రోహిత్, డాక్టర్ అరుణ్, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, ఆరోగ్య పర్యవేక్షకులు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్ మెల్, ఆశా కార్యకర్తలు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

ఆశా వర్కర్లను సోమవారం ఛలో హైదరాబాద్ ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నేపథ్యంలో ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి వెళ్తున్న సందర్భంలో బోయినిపల్లి మండలంలోని ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ధర్నాకు వెళ్ళనీయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికం అని జిల్లా సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో కార్మికులు తమ హక్కుల కోసం మాట్లాడే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండగడుతూ రాబోయే రోజుల్లో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్టు ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ ముందస్తు అరెస్టులను సిఐటియు పక్షాన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, ఆశ వర్కర్లు చంద్రకళ, లత, లక్ష్మి కాంత, సుజాత, మల్లమ్మ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి లభ్యత పట్ల సమావేశం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, మండల స్పెషల్ ఆఫీసర్ బి. వినోద్ కుమార్ ల ఆదేశానుసారము సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల కార్యదర్శులతో బి. జయశీల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ బోయినిపల్లి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎండాకాలములో నీటి లభ్యత, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వ్రాత పూర్వకముగా ఇచ్చుటకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ రావు (ఏఈ), మధు (ఏఈ), 23 గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## టిబి వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదు

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



క్షయ వ్యాది గూర్చి భయపడవలసిన అవసరం లేదని, సరైన విధంగా పూర్తి కోర్సు మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్ రావు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో టిబి దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యా ఆరోగ్య శాఖ ఉద్యోగులు, సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో టిబి వ్యాధి పట్ల అవగాహన అవసరమని అన్నారు. దీని కోసం ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచిత పరీక్ష, ఉచిత మందులతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడినన్ని నెలలు నెలకు రూ. 1000 అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, చెల్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, హెచ్ఇవో విజేందర్ రెడ్డి, సమ్మయ్య, సూపర్ వైజర్ లు శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, దేవేందర్ రెడ్డి, నిషాంత్, ఐసిటిసి కౌన్సిలర్ సుజాత, గీతాంజలి పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి

### పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన జంగం చందు (24) అని యువకుడు వరంగల్ మిల్స్ కాలనీకి చెందిన గుళ్ళ మహిత (23) అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకొని సోమవారం జమ్మికుంట పోలీసులను ఆశ్రయించారు. చందు, మహిత ల కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ కు పిలిపించిన సిఐ వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మేము ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నామని జీవితాంతం కలిసి ఉంటామని, వారు ఇద్దరు ఇటు పోలీసులకు, అటు కుటుంబ సభ్యులకు తెలపగా వారిద్దరూ మేజర్లు కాబట్టి చట్టపరంగా నేనేమి చేయలేనని మీరే కూర్చొని మాట్లాడుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సిఐ తెలిపారు. అనంతరం నూతన దంపతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన తిరుపతిలో పెళ్లి చేసుకున్నామని, అనంతరం ఎవరి ఇండ్లకు వారు వెళ్లిపోయామని, ఇరు వర్గాల కుటుంబ సభ్యులను ఒప్పించిన తర్వాత కలిసి ఉందామని నిర్ణయించుకోగా అమ్మాయి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో సోమవారం జమ్మికుంట పోలీసులను ఆశ్రయించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## అన్నప్రాసనలో పాల్గొన్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు - స్వప్న దంపతుల కుమార్తె అభిజ్ఞారాం అన్న ప్రాసన కార్యక్రమం సోమవారం అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట సీతారామచంద్ర స్వాముల వారి దేవస్థానంలో జరగగా ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హజరై అంబాల రాజు స్వప్న దంపతుల కూతురు అభిజ్ఞ రామ్, కుమారుడు అభిమన్యు రామ్ లను ఆశీర్వదించారు. అనంతరం వారు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, నాంపల్లి రవీందర్, రామంచ స్వామి, సట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టియుసి నిరంతర పోరాటం

**యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి భవిష్యత్ పరిరక్షణ, కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టియుసి నిరంతరం పోరాడుతుందని యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో సోమవారం యూనియన్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కృషి వల్లనే ఆర్థిక సంవత్సరంలో 15 రోజుల ముందుగానే ఓసిపి 5లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని, కానీ కార్మికులపై అధికారుల వివక్ష తగదని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, వేలాది కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా అడ్డుకోవడమే కాకుండా, బినామీలకు బొగ్గు గనులను అప్పగించడంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రధాన కారణమని విమర్శించారు. అప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా, ఇప్పుడు అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. సింగరేణిలోని 25వేల మంది కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడలేని విధంగా రూ.5వేల లాభాల వాటా ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమైందని, అలాగే పెండిరగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసి సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో ప్రభుత్వ హస్తక్షేపం అవసరమని విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడిరచారు. అనంతరం ప్రాజెక్ట్ మెనేజర్ అనిల్ గబాలేతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు దాస్, ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జాయింట్ జనరల్ సెక్రటరీ గంద్ర దామోదర్, గడ్డం కృష్ణ, దశరథం, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్, బేబీ శ్రీనివాస్, మండ రమేష్, పుట్ట రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, తాటికొండ ఆంజనేయులు, ఎదులాపురం శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ ఆంజనేయులు, సంపత్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో మరింత బాధ్యత

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఎఎస్ఐలుగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో

(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్!! ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఎఎస్ఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు సోమవారం సిపి కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించి, వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పదోన్నతి ద్వారా పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు,



స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## గోశాలకి విరాళం అందించిన గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు బొమ్మకల్ కరీంనగర్ లోని కామధేను గో విజ్ఞాన కేంద్రం గోశాల ను పెద్దపల్లి జిల్లా గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు సందర్శించి విద్యార్థి సేకరించిన 25 వేల16 రూపాలను గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు విద్యార్థులతో కలిసి గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావుకు అంధ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో భాగంగా పిల్లలలో సేవా గుణాన్ని పెంపొందించాలనే ఆలోచనతో బొమ్మకల్ లోని గోశాల ని సందర్శించడం జరిగిందన్నారు. విరాళాన్ని గో సంరక్షణ, పోషణ, ఆహార సరఫరా కోసం వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఇ టి స్రవంతి, విద్యార్థినీ విద్యార్థులు, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



వేసవిలో ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓసిపి 3 ఎస్అండ్‌పిసి విభాగంలో ఉద్యోగులకు ఆరోగ్య అధికారిని డాక్టర్ పద్మ సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండలోకి వెళ్లినపుడు లేతరంగు దుస్తులు, తలకు టోపీ, లేకపోతే తలపాగా ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వడదెబ్బ తగలినప్పుడు లక్షణాలు, వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన చర్యలు, వేసవిలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్అండ్‌డి ఇన్‌ఛార్జి జనార్ధన్, ఎస్ఇ శ్యామ్ సుందర్, రాం కిషోర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, ఫిట్ సెక్రటరీ రాజా సాగర్, సంక్షేమ అధికారులు పి.రాజు, షేక్ అజీజ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఓసిపి 5ని సందర్శించిన డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, ఉత్పాదకత పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను సమీక్షి ంచి, తగు సూచనలు చేశారు. షావెల్ పని స్థలాలు తనిఖీ చేశారు. ఎండా కాలంలో తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకున్నారు. గ్యాలరీలలో ఫైర్ ఆపడానికి తీసుకుంటున్న చర్యలు సమీక్షి ంచి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు మెనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస్, సర్వేయర్ దీటి చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఆంగ్ల పరీక్షకు 99.9శాతం మంది విద్యార్థులు హాజరు

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో సోమవారం జరిగిన ఆంగ్ల పరీక్షకు 99.9శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 5 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7384 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 7377 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9 హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జూలపల్లి గ్రామపంచాయతీ లో వేలం పాట

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని సోమవారం వారసంత నిర్వహించుటకు గాను 2025 26 సంవత్సరం వేలం పాటను తేదీ 2632025 ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహించబ డుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఇట్టి వేలంకు పాల్గొనేవారు 26 తేదీ లోపు ఉదయం 10 గంటలకు 5000/ రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనగలరని తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, శ్రీరాంపూర్ వారి ఆధ్వర్యంలో బుధవారం 8:00 గంటలకు తార్పల్లి గ్రామంలో "ఉచిత పశువైద్య శిబిరం" ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని రైతులందరూ తమ తమ పశువులను తీసుకువచ్చి వైద్యం చేపించుకోవాలని సూచించారు రైతు లందరూ ఉచిత పశు వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

## ఘనంగా ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమ ద్వితీయ వార్షికోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, కోరుకంటి చందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమ నిర్వహకులను అభినందించారు. గత రెండు సంవత్సరాల నుండి 25 మంది వయోవృద్ధులను చేరదీసి వారికి సకాల సౌకర్యాలు అందిస్తూ సమయానికి భోజన సౌకర్యం, వైద్య సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంకు తమ సహాయ, సహాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు పిటి స్వామి, పెద్దపల్లి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, కుసుమ ప్రమీలాదేవి, మురళీధర్ రావు, మురళీధర్ శాస్త్రి, ఈసంపల్లి వెంకన్న, సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, మ్యాజిక్ రాజా, కళాకారులు కవ్వంపల్లి స్వామి, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు, సీనియర్ సిటిజన్ నాయకులు కె.సత్యనారాయణ రెడ్డి, జైహింద్, వెంకటేశ్వరరావు, మోహన్ తదితరులున్నారు.

# నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే భరోసా కల్పించాలి

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించిభరోసా కల్పించినష్ట పరిహారం చెల్లించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికిదెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదనిదీనితో ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారని స్థానిక శాసన సభ్యులు



ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏఎస్పి



ములుగు జిల్లా ప్రభాత వార్త,

వెంకటాపురం పోలీస్ స్టేషన్ నేర నియంత్రణ పరిశోధనలో ఇంకా వేగం పెంచాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా సహకారంతో అసాంఘిక శక్తుల కార్య కలాపాలను అరికట్టాలని ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ అధికారులను ఆదేశించారు. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నేర నియంత్రణ పరిశోధన అంశాలపై సమీక్షి ంచి అందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి 5 ఎస్ వర్టికల్ పరంగా మెన్ యొక్క పనితీరు, వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా నేత్రాలైన సి.సి.టి.వి ల పనితీరుని కమాండ్ కంట్రోల్ ద్వారా చెక్ చేశారు. అదేవిధంగా అధికారులు ఎల్లవేళలా అప్ర మత్తంగా, సన్నద్ధంగా ఉండాలని, సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ములుగు జిల్లాలో మావోయిస్టుల కదలికలపై అనునిత్యం దృష్టి సారించాలని, గ్రామాలలో వారి రాకపోకలపై కన్నేసి ఉంచాలని, మావోయిస్టులు అమాయక ఆదివాసి ప్రజలను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కేసులలో అరెస్ట్ అయిన మావోయిస్టు పార్టీ సభ్యులను, సానుభూతిపరులను అనునిత్యం పర్యవేక్షి స్తుండాలని ఆదేశించారు. వెంకటాపురం గోదావరి నది పరివాహక ప్రాంతమైనందున ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించాలని, అక్రమంగా ఇసుక తరలించే వారి పైన కఠిన చర్యలు తీసుకోని వాహనాలను సీజ్ చేయాలని, వారికి సహకరిస్తున్న వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని, గోదావరి ఇసుక క్వారీ లపై న ఆకస్మిక తనిఖీ లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ బండారి కుమార్, వెంకటాపురం ఎస్.ఐ కె. తిరుపతి రావు, సివిల్, మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# చల్లగురుగుల మల్లయ్యకు ఉగాది పురస్కారం

ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :



హన్మకొండ జిల్లా దుర్గంపేట శివారులోని ఎన్.ఎస్.ఆర్.కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సేంద్రీయ రైతుల అవగాహన సదస్సులో ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య ఉగాది పురస్కారం అందుకున్నాడు. ఏ విధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, సహజ సేంద్రీయ పద్ధతిలో తనకు ఉన్న ఎకరం విస్తీర్ణం పొలంలో 15 రకాల దేశవాళీ వరి వంగడాలను అభివృద్ధి చేస్తున్నందుకు గాను ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారం పొందడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరికొండ తిరుపతి రావు, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్.జలపతి రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు తదితర అతిథుల చేతుల మీదుగా పురస్కారం అందజేయడం జరిగింది. రసాయనిక ఎరువులు,పురుగు మందుల అవశేషాలు తినే ఆహారంలో ఉండడం చేత అనారోగ్య సమస్యలు కలుగుతున్న క్రమంలో గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సంప్రదించి ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి కలిగి,సేంద్రీయ వ్యవసాయం చేసి ఆరోగ్య పరంగా మెరుగైన ఫలితాలు సాధించాడు. మణిపూర్ బ్లాక్, నవార వరిని పండించి, బియ్యానికి పాలిష్ వేయకుండా ఆహారంగా ఉపయోగించడం వలన అనేక అనారోగ్య సమస్యలు తొలగిపోయినట్టు చెప్పారు. కేవలం సెలవు రోజుల్లోనే పొలం పని చేస్తూ వరిని పండించడం జరుగుతోందని చెప్పడమైనది.

# ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు భారత నాణ్యతా ప్రమాణాల బ్రోచర్ల అందజేత

ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :



ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన ఖిభారత నాణ్యతా ప్రమాణాలఖి బ్రోచర్లను ములుగు జిల్లా లోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. భారత నాణ్యతా ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు, వాహనాలు, పరికరాలు, పనిముట్లు,తిను బండారాలు,ఆహార ఉత్పత్తులు, వంటనూనెలు, ఆభరణాలు, వస్త్రములు, మందులు, ఎరువులు, పురుగు మందులు,విత్తనాలు లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్సు మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర, తయారీ తేది,కాల పరిమితి, వారంటీ, గ్యారంటీ మొదలగు నాణ్యతా ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను ఉమ్మడి భూపాలపల్లి వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య,కార్యకర్తలు సంగ రంజిత్,చుంచు రమేష్,ఇప్పలపెల్లి రమేష్, చల్లగురుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి

మండల వైద్యాధికారి శ్రీ కీర్తన




**చొప్పదండి ప్రభాతవార్త** క్షయ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి శ్రీ కీర్తన డాక్టర్ రమణారావు అన్నారు ఈ మేరకు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అవగాహన సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ ను పూర్తిగా నివారించాలని సూచించారు వైద్యులు సూచించిన సలహాలను తప్పకుండా పాటించాలని కోరారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ సూపర్వైజర్ రఘునందన్ పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని బి ఆర్ఎస్ నాయకులు మావురం మహేష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు 16 నెలలు దాటినప్పటికీ పురోభివృద్ధి లేదన్నారు సెంటర్ లైటింగ్ కోసం రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడంతో ఇరువైపులా రోడ్లు ఇరుకుగా మారి నిత్యము ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు తక్షణమే అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు.

# మూడు రోజుల పాటు ధ్యానోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ఈనెల 25 నుండి 27 వరకు మూడు రోజులపాటు దినోత్సవమును నిర్వహిస్తున్నట్లు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వాహకులు తెలిపారు సాయంత్రం 6:30 నుండి 8 గంటల వరకు ధ్యాన ఉత్సవాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు శ్రీ రామచంద్ర మిషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు మానసిక వికాసం కోసం మనిషి ఒత్తిళ్ళను తట్టుకొని ప్రశాంతంగా ఉండేలా ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు

# హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.



హామీలు అమలు చేయకుండా సిఎం రేవంత్ రెడ్డి సాకులు చెబుతున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా వర్కర్లను వేములవాడ పట్టణ పోలీసులు ముందస్తుగా సోమవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆశా వర్కర్ల అరెస్ట్‌లను బిఆర్ఎస్ నాయకులు ఖండించి మాట్లాడారు. అరెస్ట్ చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వమని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లో అన్ని వర్గాల ప్రజలు గుర్తించారని అన్నారు. కాంగ్రెస్ చేసిన నయవంచనపై ఎక్కడికక్కడ బిఆర్ఎస్ నిలదీస్తుందని అన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, తప్పించుకుంటున్నదని, గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్ట్‌లు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ నెరవేర్చే దాకా ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ఒకే దేశం... ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో ప్రయోజనం

**- బిజెపి మండల అధ్యక్షుడు**

**మిర్యాల్‌కార్ బాలాజీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఒకే దేశం... ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో ప్రయోజనం ఉందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ అన్నారు. కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్‌కర్ బాలాజీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక వలన దేశానికి ఏ విధంగా ప్రయోజనం ఉందో ఎన్నికలు చేపట్టి ఎంత ఖర్చవుతుందో మనకు ఎంత ఆదాయం మిగులుతుందని ప్రజలకు వివరించి, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. బిజెపి మహిళ్యా మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం, ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ ఆసారి దేవరాజు, కో కన్వీనర్ సురేష్ రావు, బిజెపి నాయకులు జవాజి తిరుపతి, మహిళా మోర్చ మండల అధ్యక్షులు తీగల



జయశ్రీ రవీందర్, కార్యదర్శి వేల్పుల తిరుపతి, కోశాధికారి వెంకటేష్, బొల్లారం తిరుపతి, బూత్ అధ్యక్షులు కొమ్ము తిరుపతి, గంగయ్య, విజయ్, అభిషేక్, సాయి, రాములు తదితరులున్నారు.

# నీటి సంరక్షణ పై చిత్రలేఖనం పోటీలు

చందుర్తి: మార్చి 24 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీటి సంరక్షణ పై సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ నీరు జీవకోటికి ప్రాణదారం అన్నారు. నీటిని పొదుపుగా వాడాలే తప్ప నీటిని వృథా చేయకూడదన్నారు. అనంతరం విద్యార్థుల చేత నీటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గొల్లవాడ పిఎస్ ప్రధానోపాధ్యాయురాలు బాలకిషన్, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, కాపిల్ల నరేష్, మమత, స్వప్న, జ్యోతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు

చందుర్తి మార్చ్ 24 ప్రభాతవార్త:

వేతనాలు పెంచాలని కోరుతూ ఆశా కార్యకర్తలు సోమవారం చలో హైదరాబాద్ అసెంబ్లీ వద్ద ధర్నా కార్యక్రమానికి వెళుతుండగా ముందస్తుగా ఆశా కార్యకర్తలను పోలీసులు సోమవారం వేకువ జామున అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సిర్రం గాయత్రి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు శ్రమకు తగ్గ వేతనాన్ని అందించాలన్నారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలను అందజేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు, అనంతరం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు.



# వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చందుర్తి: మార్చి 24 ప్రభాతవార్త:



చందుర్తి మండలం లో ఇటీవల కురిసిన వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా చందుర్తిలో ఆయన మాట్లాడుతూ వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాన రూ. 25,000 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు, స్థానిక శాసనసభ్యులు జోక్యం చేసుకోని రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం నాయకులు వరికెల బాపూరావు, మర్రి రాజు, లక్కర్సు రాజేశం, నల్మాస్ రవీందర్ రెడ్డి, రేషం రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు ప్రత్యేక అభినందనలు తెలిపిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డిని అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రైతు ఆవిష్కర్త ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు తదితరులు పాల్గొన్నారు.




# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న కొనరావుపేట మండలంలోని ఆశా వర్కర్లను కొనరావుపేట పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయిన ఆశా వర్కర్లు మాట్లాడుతూ తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం లేదని, తమతో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమకు తగ్గ వేతనం చెల్లించడం లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.

# రాజన్నను దర్శించుకున్న జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనం బాగా జరిగిందని, ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు.

# ఎలిగేడు దుకాణాల సముదాయాలు వేలంపాట

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు గ్రామపంచాయతీ వాణిజ్య వ్యాపార సముదాయాలను సోమవారం గ్రామపంచాయతీ ఆవరణంలో వేలం పాటలు నిర్వహించినట్లు స్పెషలాఫీసర్ తహసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు 9 షటర్లకు గాను 8 షటర్లకు డిపాజిట్ చెల్లించిన వారు వేలంలో పాల్గొని దుకాణ సముదాయాలను దక్కించుకున్నట్లు కార్యదర్శి అంజలి తెలిపారు తొమ్మిదో శేటరుకు ఎవరు డిపాజిట్ కట్టకపోవడంతో దాన్ని వేలంలో చేర్చలేదన్నారు

# తనను చంపేస్తామని రియల్ మాఫియా బెదిరింపులు

**- సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న పట్టించుకోని స్థానిక యంత్రాంగం**

**- హైకోర్టు న్యాయవాది ఇనుముల ఆవేదన**

మంథని ప్రభాత వార్త:

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై మాజీ ముఖ్య మంత్రి కె. సి. ఆర్. తో పాటు అనేక భూము లపై కేసులు వేసి ఇటీవల దారుణ హత్యకు గురయిన భూపాలపల్లి కి చెందిన న్యాయవాది నాగవెల్లి రాజ లింగమూర్తి లాగా తనను కూడా చంపేస్తామని బెదిరింపులకు గురి చేయడమే కాకుండా,సోషల్ మీడియాలో కూడా విపరీతంగా ట్రోల్స్ చేస్తూ పోస్టింగ్స్ పెడుతున్న మంథని లోని ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరూ రియల్ మాఫియా వ్యక్తులు తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని హైకోర్టు న్యాయవాది, మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడారు. మంథని లో ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తులు గత ఆరు నెలలుగా వివిధ రకాలుగా బెదిరింపులకు గురి చేయడమే కాకుండా సోషల్ మీడియా లో తన యొక్క వ్యక్తిగత జీవితం తో



పాటు,తను ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది వృత్తిపై తన కుటుంబ సభ్యులపైన అనేక మార్ఫ్ల పరోక్షంగా పోస్టింగ్స్ చేస్తూ న్నారని ఆయన అన్నారు. అందుకు గాను గతంలో కొంత మంది ఉత్సాహంతో సొంతంగా టైటిల్ పెట్టి రాసిన కథనాలను లీడ్ తీసుకొని రకరకాల ట్రోల్స్ చేస్తున్నారని ఆయన అన్నారు. గత ఆరు నెలలుగా రక రకాలుగా తనపై, తన వైకల్యం పై, వృత్తి పరంగా సోషల్ మీడియాలో పోస్టింగ్స్ చేస్తున్న ఇంతకాలం మోనంగా ఉన్నానని అన్నారు. తమ ఇంటి పెద్దదిక్కు అయిన తన తండ్రి కొందరి వేధింపులు, మరి కొందరు పెట్టిన మానసిక క్షోభ కారణంగా తన తండ్రి ఫిబ్రవరి 12న ఆకస్మికంగా మృతి చెందాడన్నారు. ఓవైపు తండ్రిని కోల్పోయిన బాధలో ఉంటే అదే నెల 19న భూపాలపల్లి లో దారుణ హత్యకు గురయిన నాగవెల్లి రాజలింగమూర్తి ఘటన తర్వాత నన్ను రకరకాల బెదిరింపులకు గురి చేయడమే కాకుండా తరువాత టార్గెట్ తానే అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్స్, కామెంట్స్ పెట్టడం జరిగిందని అన్నారు. కాగా సోషల్ మీడియా పై నిఘా ఉందని, తప్పుడు పోస్టింగ్స్ చేస్తే కేసులే కాకుండా పి. డి. ఆక్ట్ పెడతామని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చే యంత్రాంగం గత ఆరు నెలలుగా తనపై జరుగుతున్న సోషల్ మీడియా ట్రోల్స్ పై స్థానిక యంత్రాంగం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. కాగా గత నాలుగు ఏండ్ల క్రితం మంథని ప్రాంతంలో నడి రోడ్డుపై దారుణ హత్యకు గురైన న్యాయవాద దంపతుల ఘటన మరువక ముందే అదే న్యాయవాద వృత్తిలో ఉన్న తనకు కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన రియల్ మాఫియా తో ప్రాణ భయం ఉందని తెలిపారు. రాష్టం లో ప్రభుత్వం మారిన తర్వాత కూడా తనకున్న పాత శత్రువులతో పాటు కొత్తగా తయారయినా శత్రువులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇంకా వారే అధికారంలో ఉన్నట్టు అనేక అక్రమాలు చేస్తున్నారని వారికి స్థానిక యంత్రాంగం కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపించారు. మంథని మున్సిపల్ పరిధిలో గల గంగాపురి వద్ద ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే రెండున్నర ఎకరాల గాయిరాన్ ప్రభుత్వ భూమిపై హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వాజ్యం ఇంకా పెండింగ్ లో ఉన్నందున, అట్టి భూమిని డెవలప్ తీసుకున్న కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తుల వలన కూడా తనకు ప్రాణ భయం ఉందన్న విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ఎలాంటి హాని జరిగిన పూర్తి భాద్యత స్థానిక యంత్రాంగం తో పాటు పరోక్షంగా మాఫియా కు సహకారం అందిస్తున్న మరో పది మంది భాద్యులని అయన తెలిపారు.

మంథని వార్త



## ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**- ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు**

ముత్తారం, ప్రభాతవార్త.




ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలం కేంద్రంలోని పిహెచ్‌సి వైద్య సిబ్బందితో కలిసి ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, క్షయ వ్యాధి లక్షణాలు, ఎలా సోకుంతుందనే సమాచారం తెలియజేస్తూ క్షయ వ్యాధి సోకిన వారు తీసుకోవాల్సిన చికిత్సపై అవగాహన కల్పించారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ గ్రేసీమనీ, సూపర్ వైజర్ రమాదేవి, ఎఎన్ఎంలు స్రవంతి, రమాదేవి, సునీత, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, స్టాఫ్ నర్స్ రవళి, ఝాన్సీ తదితరులున్నారు. అదేవిధంగా ఖమ్మంపల్లి, మచ్చుపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఎంఎల్‌హెచ్‌పిలు లావణ్య, బొల్లం దీప్తి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ంలు శృతి, పుష్పలత, ఆశ కార్యకర్తలు శశికళ, లత, రజిత, కల్పన, విజయలక్ష్మి, జయ, అల్లం స్రవంతి ఉన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఆర్మీలో అవకాశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ రంగం ఆర్మీ లో వివిధ కేటగిరీలో లో నియామకం కోసం నోటిపికేషన్ జారీ చేశారు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ అప్లికేషన్ కోసం ఆన్లైన్ లో ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటున్నారు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్ని వీర్ క్లార్క్ /స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్నివీర్ ట్రేడ్స్ మ్యాన్ కు 10వ తరగతి లేదా 8వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అగ్నివీర్ జనరల్ డ్యూటి పోస్టు కోసం 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. అగ్నివీర్ టెక్నికల్ పోస్టు కోసం ఇంటర్ లేదా ఐటీఐ లేదా డిప్లొమా ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అభ్యర్థుల వయసు 17 !! నుండి 21 కలిగి ఉండాలన్నారు ఐటిఐ డిప్లొమా అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని తెలిపారు అర్హత ఆసక్తి గల నిరుద్యోగ యువకులు చివరి తేదీ 10.04.2025 లోపల దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని శ్రీమతి. బి. సత్యమ్మ జిల్లా ఉపాధికల్పన అధికారి, జగిత్యాల తెలియజేసారు.దరఖాస్తు కోసం సమాచారం కోసం సంబంధిత వెబ్సై సైటు లో చూడగలరు అని సలహాలు సూచనల కొరకు రిక్రూటింగ్ కార్యాలయం సికింద్రాబాద్ 040 27740205 ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరు అని తెలిపార.

## మృతుడి కుటుంబానికి రూ. 54,300 విరాళాలు అందజేత

**- మానవత్వం చాటుకున్న ఎలబాక గ్రామస్తులు**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ రోడ్డు ప్రమాదంలో ఇటీవలే తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించారు. ఎలబాక గ్రామానికి చెందిన సిఐటియు జిల్లా కమిటి సభ్యులు పిల్లి రవి యాదవ్ ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని వాట్సప్ గ్రూపులలో ఆర్థిక సహాయాన్ని కోరగా, గ్రామానికి చెందిన దాతలు 54,300 రూపాయల ఆర్థిక విరాళాలను ఫోన్ పే ద్వారా అందజేయగా, గ్రామంలోని దాతలు సోమవారం ప్రభుదాస్ కుటుంబ సభ్యులకు 54,300 రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన దాతలకు ఊట్ల ప్రభుదాస్ కుటుంబ సభ్యులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు దొంగతనం కేసులలో మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా విధింపు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రెండు దొంగతనం కేసులలో మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గారు సోమవారం తీర్పువెల్లడించినట్లు సిరిసిల్ల సీఐ కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వివరాలను సీఐ వెల్లడించారు 2017 లో సిరిసిల్ల మండలం పెద్దూర్ గ్రామంలోని ఒక ఇంట్లో దొంగతనం అయినదని మేకల లింగమయ్య ఫిర్యాదు చేశారు. పోచమ్మ వీధిలో అయ్యప్ప ఎజెన్సీస్ 2017 లో 18 వెండి కాయిన్స్ మరియు 6 వన్ గ్రామ్ గోల్డ్ కాయిన్స్ మొత్తం విలువ 7,000 రు వరకు వుంటుంది అని మద్ది శ్రీనివాస్ సిరిసిల్లా పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఏ ఏస్ ఐ రామచంద్రం గారు ఎఫ్.ఐ. ఆర్ నమోదు చేసినారు అనంతరం దర్యాప్తు అధికారి వి.శేఖర్. ఏస్ దర్యాప్తు చేశారు.దొంగతనం చేసిన ఎల్లారెడ్డిపెట మండలం వెంకటాపూర్ గ్రామంకి చెందిన గొట్టే అంజయ్య అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం ఎస్సై వి.శేఖర్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా సి.ఎం.ఎస్. ఆర్.ఎస్.ఐ. శ్రావణ్ గారి ద్వారా, కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి రెండు కేసులలో మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పది పది వేలు మొత్తం 20,000/ రూపాయల జరిమానా విధించినట్లు సిరిసిల్ల సిఐ కృష్ణ తెలిపారు.

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి

రామన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త

ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల చొప్పున రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుమ్మాయిగూడెం గ్రామంలో సోమవారం ఎండిపోయిన వడ్ల పొలాలు ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలని, అలాగే ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నిధులు కేటాయించి తక్షణమే మరమ్మతులు చేయి ంచి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. బిజెపి మండలాధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకరికల్ ఇన్చార్జి నగరికంటే మొగులయ్య, కేక్ కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, జిల్లా మల్లికార్జున చారి, గోపగోని అశోక్ చాలా చంద్రయ్య పాల్గొన్నారు

## వ్యవసాయ యాంత్రికరణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఆర్థిక సంవత్సరం 2024-25 ఎస్ఎంఏఎం పథకం కింద వ్యవసాయ యాంత్రికరణ కొరకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంథని వ్యవసాయ సంచాలకులు ఎన్ అంజని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ కింద బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ ,పవర్ టిల్లర్ ,బ్రష్ కట్టర్ ,పవర్ విడర్ రోటవేటర్/కల్టివేటర్లులు అందుబాటులో ఉన్నాయని దీనికి సంబం ధించి సమీప మండల వ్యవసాయ అధికారి దగ్గర దరఖాస్తు చేయాలని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం

కేసముద్రం, మార్చి 24, ప్రభాతవార్త

విలేజి కేసముద్రం శివారులోని చైతన్యనగర్ కాలనీకి చెందిన పందుల యాకయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సమ్మిగడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ సోమవారం పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుధాకర్, వెంకన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కొత్తూరు నరసమ్మ సోమవారం ఆనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరసమ్మ మృతదేహాన్ని సందర్శించి శ్రద్దాంజలి ఘటించారు. అంత్యక్రియల నిర్వహణకు తనవంతు సాయమందించారు. ఆయన వెంట పలువురు ఆయన అనుచర గణం పాల్గొన్నారు.

# డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని బిజెపి నాయకుల వినతి

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలో డంప్ యార్డ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని, అధికారులు స్పందించి డంప్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని స్థానిక బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి ఒక పుణ్యక్షేత్రమని, వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలివస్తుం టారని, ఇలాంటి క్షేత్రంలో డంప్ యార్డ్ లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. డంప్ యార్డ్ లేకపోవడంతో చెత్త నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు, స్పందించి ఇట్టి విషయంలో చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, నలుమాసు వైకుంఠం, బండారి లక్ష్మణ్ ,బెజ్జారపు లవన్, తిరుమందాస్ సత్యనారాయణ, దివిటి శ్రీధర్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులపై కేసు నమోదు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపల్ ఏఈ అనిల్ తో పాటు సిబ్బంది నక్క భూంరాజ్, జాకీలపై సోమవారం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా సిఐ వేణుగోపాల్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పరిధిలో మున్సిపల్ అధికారులు 2023 లో టియుఎఫ్ఐడిసి నిధులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా ...వీరు ముగ్గురు పాత బస్ స్టాండ్, లద్దు ఖాజా, బాలాజీ థియేటర్, తహసీల్ చౌరస్తా, న్యూ బస్ స్టాండ్, తీన్ ఖని, మంచినీళ్ల భావి చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన ...సిసి కెమెరాల ఫైబర్ కేబుల్లను కట్ చేసి సుమారు రూ 60,000 నష్టం కలిగించా రన్నారు. దీంతో పట్టణ పరిధిలో సిసి కెమెరాలు పని చేయడం లేదన్నారు....ఈ విషయమై విచారణ జరుపగా మేమే కేబుల్లను కత్తిరించామని ఈ ముగ్గురు తెలిపారని ఈ క్రమంలో వీరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు..

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను స్థానిక నాయకుల తోపాటు రైతులతో కలిసి పరిశీలించిన ఓదెల తాజా మాజీ జడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంట రాములు యాదవ్ ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఓదెల మండలంలోని గోపరపల్లె గ్రామంలో రైతుల వరి, మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందని తక్షణమే పంట పొలాలతో పాటు మొక్కజొన్న , మామిడి తోట లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలి కోరారు ఈ కార్యక్రమంలో మద్దవెన రవి యాదవ్, కాశవేని నరేష్ యాదవ్, తుంగని తిరుపతి, చుక్క మధు, గొర్రె సాయిలు, జంగ రాజిరెడ్డి, ఏకుల శంకర్, తుంగాని నర్సయ్య, తుంగాని రాజయ్య, జంగ శ్రీనివాస్, జంగ ఆంజనే యులు, జంగ ఓదెలు, బోయిని తిరుపతి, ఆసరి మొండయ్య తోపాటు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపాయి ఆనకట్టు పరిశీలన

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ శివారులోని తాళ్లపాయి ఆనకట్టు ప్రాంతాన్ని నీటిపారుదలశాఖ ఎస్ఇ నర్సింహారావు తన అధికారుల బృందంతో సోమవారం పరిశీలించారు. ఆనకట్టు లీకేజి కారణంగా వరద నీరు వృధాగా పోతున్న విషయంపై ఈ ప్రాంత రైతులు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దృష్టికి తీసుకుపోగా ఆయన ఆదేశాల మేరకు అవసరమైన మర్మతు పనులు చేపట్టేందుకు ఎస్ఇ ఈ ఆనకట్టును పరిశీలించారు. ఈ ప్రాంతంలో వ్యవసాయసాగు చేసుకుంటున్న ఆయకట్టుదారులకు మేలు జరిగే విధంగా ఆనకట్టు విస్తీర్ణాన్ని పెంచాలని పలువురు రైతులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మట్టెవాడ పరిసర ప్రాంత రైతులు అధికంగా వర్షాధారిత వ్యవసాయం మీదనే ఆధారపడి సేద్యం చేస్తున్నారని, గ్రామ శివారులో రెండు పెద్ద వాగులు ప్రవహిస్తున్నా ఆ నీటిని సాగుకు వినియోగించుకునే పరిస్థితి లేదని చెప్పారు.

# ఎలిగేడు పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ అబ్జర్వర్

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం స్టేట్ అబ్జర్వర్ వరంగల్ ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి సందర్శించి పరీక్షల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు విద్యార్థుల హాజర్ శాతంపై చీఫ్ సూపరింటెంట్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు.

# లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్

## జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో లైసెన్స్ లేకుండా నడుపుతున్న భార్గవి పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్ ) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్, సంబంధిత అధికారులు ఉన్నారు

# ధర్మపురి వార్త

# గుల్లకోటలో గ్రామ సభ నిర్వహణ

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి,ఎండపల్లి మండల నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ ఆధ్వర్యంలో, గ్రామ సభ నిర్వహించడం జరిగింది, గ్రామాభివృద్ధి,ఆదాయ వ్యయాలు,స్థానిక పాలన అభివృద్ధి గురించి, పంచాయతీ పనితీరును సమీక్షించడానికి,గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలను గ్రామ ప్రజలందరూ చర్చించడం, జరిగింది,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఏ, శ్రీనివాసరావు,మండల విద్యాధికారి,జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు చందూరి రాజిరెడ్డి,కారోబార్ రామగిరి వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్ బిసగోని శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ ,భూలక్ష్మి ్మ గంగజమున సువర్ణ,మహిళా సంఘాల ప్రతినిధులు మంజుల,లత,భూలక్ష్మి ్మ, పంచాయతీ సిబ్బంది నాగరాజు,మహేష్,మంజుల, లక్ష్మి ్మ,కళావతి, సత్తవ్వ,గ్రామ ప్రము ఖులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ రాము అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు,అలాగే రాజారాంపల్లి గ్రామానికి చెందిన ద్యావనపెల్లి ప్రభాకర్ గుండె పోటు తో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్,ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలేందర్, రాజారాంపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు గాజుల మల్లేశం, చంచు మల్లేశం, మెరుగు జానీ, ప్రవీణ్, గుండ జగదీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు,

# కన్నుల పండుగగా వేంకటేశ్వరస్వామి కళ్యాణం

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని మదనాపురం గ్రామంలోని శ్రీపద్మావతి గోదా సమేత ఆనంద వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు సోమవారం నాటితో మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈనెల 22న ఈ ఉత్సవాలను ప్రారంభించగా సోమవారం స్వామివారి కళ్యాణోత్సవ వేడుకను ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ అర్చకుల బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణాల మధ్య కళ్యాణ వేడుకను కొనసాగించారు. ఆలయ వ్యవస్థాపకులు లింగాల సుధీర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కళ్యాణోత్సవ ప్రత్యేక పూజల్లో భాగస్వాములు కాగా ఈ వేడుకకు హాజరైన భక్తులు కళ్యాణాన్ని కనులారా తిలకించి పులకించిపోయారు.

